


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 21 ఆగస్టు 2025

పేజీలు 16




# మహిళా రాజ్యంగా ఆర్టీసీ

## కిక్కిరిసిపోతున్న ఆర్టీసీ బస్టాండులు

- 80:20 నిష్పత్తిగా మారిన స్త్రీ, పురుషుల ప్రయాణం
- స్త్రీ శక్తి పథకం మహిళలకు వరంగా మారిన వైనం
- కొందరికి సరదా తీరుస్తున్న ప్రయాణం
- జేబుదొంగలు కాదు పర్సు దొంగలున్నారు జాగ్రత్త
- డ్యూటీ భారంతో అలసిపోతున్న డ్రైవర్ కండక్టర్లు



కదిరిలో ఓ మహిళ ఆర్టీసీ బస్సు ఎక్కి తనకు తెలిసిన మహిళల పక్కన కూర్చుంది. ఇద్దరూ క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఇద్దరిలో ఒక మహిళ అనంతపురంలో మా ఇంటి సంబంధించి పని ఉంది. మా ఆయన (భర్త) వెళ్తానంటే వద్దని నేనే వస్తున్నా... నేను వచ్చిన ఆ పని చేసుకోవచ్చు... మా ఆయనకు ఎందుకు టికెట్ ఖర్చు అని... నేనయితే పైసా ఖర్చు లేకుండా పని ముగించుకుని వెళ్లొచ్చని వస్తున్నా.... అని ఆ మహిళతో సంభాషిస్తున్న పరిస్థితి...

02



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్

అనంతపురం నుంచి పుట్టపర్తికి వచ్చే ఆర్టీసీ బస్సు పుట్టపర్తి లోని గణేష్ సర్కిల్లో ఆగింది. అక్కడ ప్రయాణికులు అక్కడే వేచి ఉన్న ఓ యువతీ బస్టాండుకు రావాలి ఆధార్ కార్డు చెందుతుందని అడిగింది. సర్కిల్ నుంచి బస్టాండ్కు కేవలం ఒకటి లేదా ఒకటిన్నర కిలోమీటర్ ఉంటుంది. ఆ యువతి మాటలకు డ్రైవర్ ఏమి చెప్పాలో తెలియని పరిస్థితి. ఒక్కసారి ఆలోచించిన డ్రైవర్... అమ్మా బస్సు సిటీ సర్వీస్ కాదు.. అందుకే నిన్ను ఎక్కించుకోలేక పోతున్నా మంటూ జవాబిచ్చారు.



# అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

### భారీ గజామాలతో ఎమ్మెల్యేకు స్వాగతం

**టీడీపీ శ్రేణులు భారీగా ర్యాలీ**

**టిడిపి బ్యానర్లతో పట్టణం పసుపు మయం**

**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి మండల చరిత్రలో నిలిచిపోయే విధంగా కని విని రీతిలో మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సం జరిగింది. మార్కెట్ యార్డు చైర్మన్ గా జక్కలచెరువు సూర్యప్రతాప్ ప్రమాణస్వీకారోత్సం బుధవారం హట్టహాసంగా కొనసాగింది. ప్రమాణస్వీకారం సందర్భంగా టిడిపి అభిమానులు, కార్యకర్తలు వేసిన బ్యానర్లతో పట్టణం పసుపు మయంగా అయింది. స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సావానికి ముఖ్య అతిథి గా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, జిల్లా అద్యక్షుడు వెంకటశివుడు యాదవ్ కు యాపిల్ పండ్లతో చేసిన భారీ గజామాలతో సత్కరించారు. అనంతరం టీడీపీ శ్రేణులతో గాంధీ సర్కిల్ నుండి మార్కెట్ యార్డు వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధ్వర్యంలో సెక్రటరీ బాలాజీ రావు, మార్కెట్ యార్డు చైర్మన్ గా సూర్యప్రతాప్, వైస్ చైర్మన్ గా కొట్టం మాలిక్ బాషా తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్యేల్యే గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారం జనసునామి మద్య జరగడం ఇంతా అభిమానాన్ని చూడటం చాలా సంతోషంగా ఉందన్నారు.

మిగతా 4లో

# అనంతలో ఆవుల స్మగ్లర్!

**కబేళాలకు ఆవుల అక్రమ రవాణా!**

**అన్ని చెక్ పోస్టులు దాటుకుని బెంగళూరు, చెన్నై కబేళాలకు తరలిస్తున్న అనంత స్మగ్లర్**

**గత పది ఏళ్లుగా ఆవుల అక్రమ రవాణా చేస్తున్న మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని మార్కెట్ యార్డులో ప్రతి వారం రెండుసార్లు ఆవులు, ఎద్దులు, కొనుగోలు చేసే సంతను ఏర్పాటు చేస్తారు. ఈ సంతలో ఆవుల అక్రమ రవాణా చేసే స్మగ్లర్, తెలివిగా ఆవులను ఎద్దులను వ్యవసాయం కోసం అని కొనుగోలు చేసికబేలాలకు, ఆవుల అక్రమ రవాణాలను ఏదేచ్ఛగా చేస్తున్నాడన్న విమర్శలు ఉన్నాయి.ఇప్పటికే 10 సంవత్సరాలుగా ఈ అక్రమ రవాణా చేస్తున్నప్పటికీ ఎన్నిసార్లు పట్టుబడిన అధికారుల అండదండలతో తిరుగుతున్నాడని విమర్శలు ఉన్నాయి,అనంతపురం మార్కెట్ యార్డు నుంచి బెంగళూరుకు, చెన్నైకు, వెళ్లే ప్రతి చెక్పోస్ట్ లోను ప్రైవేట్ వ్యక్తుల ద్వారా,మామూళ్ల ట్రంప్ కార్డును

మిగతా 3లో



# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చేస్తాం

### కందుకూరు ఎంఐజీ లేఔట్‌లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, అహుడా చైర్మన్ టీ.సీ.వరుణ్

**రూ.40కోట్లతో పనులు.. ప్లాట్లు కొన్న వారికి అన్ని సౌకర్యాలు ఉంటాయన్న సునీత**

**పండమేరు వాగుకు కొత్త హంగుల దిశగా అడుగులు**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కందుకూరు వద్ద రాప్తాడు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం కందుకూరు - రాప్తాడు జాతీయ రహదారికి మధ్యలో ఏర్పాటైన ఎంఐజీ లేఔట్‌లో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ఆమె అహుడా చైర్మన్ టీసీ వరుణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

మిగతా 3లో

# పోలీసులు అదుపులో గంజాయి ముఠా

### పది కిలోల గంజాయి స్వాధీనం ?

**కదిరి రూరల్ , మేజర్ న్యూస్:** కదిరి ప్రాంతంలో గంజాయి విచ్చల విడిగా వ్యాపారం సాగుతోంది. పోలీ సులు చర్యలు నామ మాత్రంగా ఉండడంతో తమకు అడ్డు అదుపు లేదని గంజాయి ముఠా చేలరేగి పోతోంది. బుధవారం ఉదయం కదిరి వివరాలు పరిధిలోని కొండమ నాయుని పాల్యం గ్రామం వద్ద గంజాయి ముఠాపై పోలీసులు మెరుపు దాడులు చేసినట్లు సమాచారం. దాడులలో ముఠా సభ్యుల నుండి దాదాపు పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. కదిరి పట్టణంలోని బైపాస్ రోడ్ లో ఉన్న హొటల్ యజమాని కారులో గంజాయి తరలిస్తున్నట్లు కదిరి రూరల్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు దాడులు చేసి గంజాయి ముఠాను పట్టు కున్నట్లు సమాచారం. గంజాయి స్వాధీనంతో పాటు ముఠా సభ్యులను పోలీసులు రహస్యంగా విచారిస్తున్నట్లు తెలిసింది. గంజాయిని ఇక్కడ నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు.. ఇందులో సూత్ర, పాత్రధారులు ఎవరు అన్నది పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది.

## చిన్నారిని ఆశీర్వదించిన ధర్మతేజ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుధవారం ములకలేడు గ్రామ ఎంపీటీసీ లింగప్ప ఆహ్వానం మేరకు వారి మనుమడు ముకేష్ కార్తికేయ కేశకండన వేడుకలో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ స్థానిక మండల, గ్రామ నాయకులతో కలసి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే

**పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాం**

**తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.250కోట్లు నిధులు**

**గుంతకల్లు మునిసిపల్ అభివృద్ధి కి రూ.42కోట్లు నిధులు**



**గుత్తి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకరావడమే కాకుండా కులాలకు అతీతంగా అన్ని కులాలకు న్యాయం జరిగేలా పాలన చేస్తు పార్టీ కి కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుమ్మనూరు కుటుంబ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన సూర్యప్రతాప్ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంకు ముఖ్య అతిథిగా హజరైనా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణ స్వామి, జిల్లా అద్యక్షుడు వెంకటశివుడు యాదవ్ కు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుత్తి మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం చరిత్ర నిలబడుతుందన్నారు. కూటమి నాయకుల కలయిక తో రాబోయే స్థానిక ఎన్నికల్లో టిడిపి విజయకేతనం ఎగరవేయాలని సూచించారు. గుత్తిలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.250 కోట్లు, గుంతకల్లు మునిసిపల్ అభివృద్ధి రూ.40కోట్లు నిధులు ముంజూరైనట్లు తెలిపారు. అంతేకాకుండా హంద్రీనీవా జలాలు అందజేసి రైతుల అభివృద్ధి తోడ్పాటు ఇస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్థిక లోటు ఉన్నప్పటికి ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం చంద్రబాబుతోనే సాద్యమన్నారు. సంవత్సరంకు మూడు ఉచిత సిలిండర్, స్రీశక్తి పథకం క్రింద మహిళలకు రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులకు నాలుగువేలు పించన్లతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గం లో అన్ని కులాల వారికి సామానత్వాంపాలన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మణికంఠ, బిజెపి నాయకులు రాజేష్, అంకాల్ రెడ్డి, పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, గోవిందు, మండల కన్వీనర్ బర్ధివలి, మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్, సింగిల్ విండో అద్యక్షుడు శివశంకర్, జనసేన నాయకులు పాటిల్ సురేష్, బిజెపి నాయకులు వీరోజీరావు, నాయకులు తిమ్మప్ప, మద్దిలేటి, రామచంద్ర, ఏడీఏ వేంకటరాముడుతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తోపుదుర్తిలో రైతులకు అవగాహన సదస్సు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో బుధవారం నాడు నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మలత మాట్లాడుతూ రైతు ఆధారిత వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయం నానో యూరియా నానో డి ఏ పిలు వాడటం వలన లాభాలు మరియు జీవన ఎరువులు వాడటంలో మెలకువలు భూసార పరీక్ష ఫలితాల ద్వారా ఎరువుల యజమాన్య మరియు వివిధ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి విపులంగా రైతు సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు అలేఖ్య, అక్కమ్మ రైతు సేవ కేంద్ర సిబ్బంది నరసింహులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దివ్యాంగుల నిరసన

**అనంతపురం, మేజర్ న్యూస్** ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం ఎంపీడీవో ఆఫీస్ ఎదుట రద్దయిన దివ్యాంగుల పెన్షన్ల బాధితులతో ధర్నా నిర్వహించడం జరిగింది. అర్హత కలిగిన దివ్యాంగుల పింఛన్లను తొలగించడం బాధాకరమని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లాలకు కోఆర్డినేటర్ ఎస్. హరినాథ్ రెడ్డి తెలిపారు. వెరిఫికేషన్ మాటను అర్హత కలిగిన దివ్యాంగుల పెన్షన్లను తొలగించిన వారికి యధావిధిగా వచ్చే నెల నుంచి పింఛన్లను అందజేయాలని అనంతపురం రూరల్ ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా చేయడం జరిగింది. మరి కొంతమంది దివ్యాంగులకు పర్సంటేజ్ తగ్గించి 15 వేలు వస్తున్న పించనని 6 వేలకు మార్చడం జరిగింది. మరి కొంతమంది దివ్యాంగులకు 40 శాతం పర్సెంటేజీ వేసినా కూడా తాత్కాలికంగా చూపడం వలన అటువంటి దివ్యాంగులకు కూడా పింఛన్లను రద్దు చేయడమైనది. అర్హత కలిగిన ఏ ఒక్క దివ్యాంగుని పింఛన్ వచ్చే నెల రానిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేయడం జరుగుతుంది. అనంతపురం రూరల్ మండలంలో 670 పింఛన్లను తొలగించారు ఎన్నో ఏళ్ల సంవత్సరాల నుంచి వస్తున్న పింఛన్లు కూడా తీసివేయడం బాధాకరం. రద్దు చేసిన పెన్షన్లను మరియొకసారి రి వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించి యధావిధిగా వారి పింఛన్లను మంజూరు చేయాలని కోరడమైనది.

# మహిళా రాజ్యంగా ఆర్టీసీ



▸▸ మొదటి పేజీ తరువాయి

ఇది ప్రస్తుతం ఆర్టీసీ స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సు ప్రయాణంలో డ్రైవర్ కండక్టర్లకు ఎదురవుతున్న తీరు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజు ప్రకటించి అమలు చేశారు. మహిళలకు ఆరోజు నుంచే అసలైన స్వాతంత్రం వచ్చినట్లు అయింది. పథకం ప్రారంభంలో మొదటి రెండు రోజులు తుఫాను వర్షం వల్ల కేవలం 15% మేరకే అదనంగా మహిళల ప్రయాణం పెరగగా బుధవారం నుంచి ఆర్టీసీ నిజమైన మహిళ రాజ్యంగా మారింది. సత్య సాయి జిల్లాలోని బస్టాండులన్నీ మహిళలతో కిక్కిరిసి పోతున్నాయి. ఎప్పుడు బయటకు రాని మహిళలు సైతం పుట్టినింటికంటూ బంధువుల ఇంటికంటూ శుభ కార్యక్రమాల పేరుతో ప్రయాణాలు సన్నద్ధం కావడంతో బస్టాండ్ ప్రాంగణాలంతా మహిళా మణులతో దర్శనమిస్తున్నాయి. పురుష ప్రయాణికుల సంఖ్య గతంతో పోలిస్తే కొంతమేర తగ్గగా ఉచిత ప్రయాణంతో మహిళల్లో ప్రయాణాల సంఖ్య భారీగా పెరగడం అంతే స్థాయిలో స్త్రీ శక్తి పథకం ఆ మహిళల్లో మనోధైర్యాన్ని నింపుతుండగా మరికొందరు మహిళలకు బస్సు ప్రయాణం సరదాగా మారింది. తద్వారా గతంలో మహిళా ప్రయాణికుల సంఖ్య 35 శాతం ఉండగా ప్రస్తుతం 65 శాతానికి పెరిగినట్లు ఆర్టీసీ వర్గాలు పేర్కొంటున్నాయి.

### ఐదు రకాల బస్సుల్లోనే ఉచిత ప్రయాణం...

రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా ఐదు రకాల బస్సులు ఉచిత ప్రయాణాన్ని కల్పించింది. పల్లె వెలుగు అల్ట్రా పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ సిటీ ఆర్డినరీ సిటీ మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులో ప్రయాణించే సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. సత్య సాయి జిల్లాలో దాదాపు 350 బస్సులు ఉండగా ఇందులో 24 నుంచి 3%శీ% బస్సుల దాకా ఇంటర్ స్టేట్ బస్సు సర్వీసులకు ఉచిత ప్రయాణం ఉండదు ఉండదు. మిగిలిన 300 పైగా బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. సత్య సాయి జిల్లాలో సిటీ, మెట్రో ఎక్స్ప్రెస్ సర్వీసులు లేకపోవడంతో మిగిలిన మూడు రకాల బస్సుల్లో ప్రయాణం చేయాల్సి ఉంటుంది. దాదాపు 96% బస్సులు ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.

### ఇంటర్ స్టేట్ బోర్డులతో కొందరికి దక్కని ఉచిత ప్రయాణం.....

సత్య సాయి జిల్లా నుంచి ఇంటర్ స్టేట్ బోర్డులు తగిలించుకొని వెళ్లే ఆర్టీసీ బస్సులకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం కల్పించలేదు. దీంతో కొన్ని ప్రాంతాల మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకి ధర్మవరం నుంచి పావగడకు, అనంతపురం నుంచి పావగడ, బస్సు సర్వీసులకు స్త్రీ శక్తి పథకం వర్తించదు. దీంతో ధర్మవరం నుంచి పావగడ మధ్యలో దాదాపు 14 గ్రామాల మహిళలు ఈ పథకానికి నోచుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ బస్సులు కూడా పల్లె వెలుగు బస్సు లేనని అలాంటప్పుడు ఈ పథకం తమకు ఎదుకు వర్తించదు ఆ ప్రాంత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై స్థానిక ప్రజాప్రతినిధులకు ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

### కొందరికి సరదాగా మారిన ప్రయాణం...

ప్రభుత్వం మహిళల కోసం ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి పథకం కొందరికి సరదాగా మారింది. ఈ పథకాన్ని కొత్తగా ప్రవేశ పెట్టడంతో మహిళల్లో ఉత్సాహం పెరిగి ఉచితమే కదా బస్సులో ప్రయాణిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన తోటి అనవసరంగా ప్రయాణాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి అవసరం లేకపోయినా పుట్టింటికి, స్నేహితుల కోసం అంటూ ప్రయాణాలు సాగిస్తున్న వారి సంఖ్య కూడా లేకపోలేదు. అవసరం మేరకు ప్రయాణం సాగిస్తే బాగుంటుంది. అలాకాకుండా అనవసరంగా ప్రయాణాలు సాగిస్తూ మిగిలిన వారికి చూడడానికి సీట్లు దొరకకుండా ఇబ్బందికి గురిచేయడం మంచిదికాంటూ పలువురు మహిళలే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే పరిస్థితి కూడా ఇక్కడ లేకపోలేదు. ప్రయాణికుల సంఖ్య కిక్కిరిసిపోతుండడంతో డ్రైవర్ కండక్టర్ కు విధులు నిర్వహించడం గగనంగా మారింది.

### పరుసు దొంగలున్నారు జాగ్రత్త మహిళలూ....

ఉచిత పథకం అంటూ ఎనలేని సంతోషంలో ప్రయాణానికి సిద్ధమైన మహిళలకు దొంగల బెడద కూడా తప్పడం లేదు. గతంలో జేబుదొంగలుగా చెప్పుకుంటుండగా స్త్రీ శక్తి పథకం ప్రారంభమైన తర్వాత అది కాస్త పర్సు దొంగలున్నారు జాగ్రత్త అని చెప్పుకునే పరిస్థితి ఏర్పడింది. బస్సు బస్టాండ్ వద్దకు రాగానే ఎలాగైనా బస్సులో సీటు దక్కించుకోవాలని పోటీపడి బస్సులోకి ఎక్కడానికి నానా తంటాలు పడుతుంటారు. అదే అదునుగా భావించిన దొంగలు మహిళల పర్సులపై కన్నేస్తున్నారు. ఆగస్టు 15 తేదీన ధర్మవరం బస్టాండ్ లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తుండగా అక్కడే ఉన్న ఓ ముస్లిం మహిళా పర్స్ ను అత్యంత చాకచక్యంగా బ్లేడుతో కోసి అందులో ఉన్న రూ. 20000 తస్కరించారు. ఉచిత ప్రయాణ వేడుకలకు వచ్చిన ఆ మహిళల డబ్బులు పోగొట్టుకోవడం మనోవేదనకు గురిచేసింది.

## చదువుకున్న పాఠశాలకు బడి రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం యలగల వంక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయుడు ఉప్పర శ్రీనివాసులు విధులు నిర్వహిస్తున్నారు. ఉప్పర శ్రీనివాసులు బెలుగుప్ప మండలం ఆవులన్న గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, విద్యాభ్యాసం (పూర్వ విద్యార్థిగా) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాద్రిపల్లిలో 6వ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదివి అనంతరం 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యాభ్యాసం చేయడం జరిగింది. వెంకటాద్రి పల్లి పాఠశాలకు పూర్వ విద్యార్థిగా బడి రుణం తీర్చుకునే కార్యక్రమంలో భాగంగా 2024-25 పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్ (గైడ్లను) అందించడం జరిగింది. అలాగే బెలుగుప్ప పాఠశాల నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల గ్రిల్ కోసం ఐదు వేల రూపాయలు సహాయం అందించడం జరిగింది. బడి రుణం తీర్చుకుందాం కింద బెలుగుప్ప పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లను గైడ్లు అందించారు. అలాగే సొంత గ్రామమైన ఆవులన్న ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటించి, ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న యలగల వంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైదానంను సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలు చేయడానికి తోడ్పాటు అందించిన ఎంఈఓ మల్లారెడ్డి, హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, చైర్మన్ రుద్రయ్యకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఇంకా మునుముందు పాఠశాల అభివృద్ధి కొరకు ఇంకా తోడ్పాటు అందించి బడికి రుణం తీర్చుకుంటానని తెలిపారు.

## ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చేస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆహుడా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 40కోట్ల రూపాయల అంచనాతో ఇక్కడ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో అహుడా, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ మొత్తం 80ఎకరాలతో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్ లో 3, 4, 5సెంట్లతో సుమారు 9వందల వరకు ప్లాట్లు ఏర్పాటు చేశారు. గతంలోనే 8వందలకు పైగా ప్లాట్లు ఆన్ లైన్ లో ఒక సెంట్ 2 నుంచి 3 లక్షల వరకు విక్రయాలు జరిగాయి. ఇంకా కొన్ని కమర్శియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. 80 ఎకరాల్లో ఏర్పా టు చేసిన ప్రతి ప్లాట్ కు విధ్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికీ అద్భుతమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. మధ్య తరగతి వర్గాలకు అధునాతన సౌకర్యాలతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు ఉంటాయన్నారు. భవిష్యత్‌లో వీటికి మం చి ధరలు కూడా ఉంటాయన్నారు. అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో స్థలాలకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మాణాలు వేగంగా సాగుతాయని టీసీ వరుణ్ అన్నారు.

**పండమేరు వాగుకు కొత్త హంగులు**

రాప్తాడు మండలం పండమేరు వాగుకు కొత్త హంగులు తెచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో వాగుకు ఇరువైపులా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆహుడా ఛైర్మెన్ టి.సి.వరుణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ముందుగా వాగు ప్రాంతాన్ని పరిశీలించి.. అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయవచ్చన్న దానిపై చర్చించారు. పండమేరు



వాగుపై ముందుగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు కట్ట నిర్మాణం, పార్కు, అందులో పిల్లల కోసం ప్రత్యేక పరికరాలు, బోటింగ్, ఫెన్సింగ్, అలంకార మొక్కలు, ఫ్లోరింగ్, గ్రాస్, డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు, బోర్ మరియు మోటార్ పంపు సెట్, వాటర్ ఫౌంటెన్, విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ వంటి ప్రతిపాదనల గురించి మాట్లాడారు. పండమేరు నది మీద రోడ్డుకు, చెక్ డ్యాం నిర్మాణానికి 2018-19 మధ్య కాలంలో రూ.4.79 కోట్లు మంజూరైన విషయాన్ని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. పండమీరు వంక మీదుగా రాప్తాడు నుంచి అనంతపురం నగరానికి వయా చిన్మయనగర్ మీదుగా వెళ్లేందుకు లో లెవల్ కాజ్ వే బ్రిడ్జి కొరకు రూ.1.80 కోట్లు, పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం దగ్గర టూరిజం పార్క్ కొరకు రూ.1.40 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అహుడా పరిధిలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే సునీత కోరారు. ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే.. రాప్తాడు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి, అనంతపురం నగర ప్రజలకు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక పిక్నిక్ స్పాట్ గా మారుతుందన్నారు . ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి మండల కన్వీనర్ పంపుకొండప్ప , సర్పంచ్ సాకే తిరుపాల్ , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి , శ్రీనివాసులు , జనసేన సాకే పవన్ ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కృష్ణ ,సహకార సంఘం అధ్యక్షులు గోపాల్ , పంపు దుబ్బ నారాయణ ,డిష్ వెంకటరాముడు తాసిల్దార్ విజయ్ కుమారి , ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ ,మధు చౌదరి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతలో ఆవుల స్మగ్లర్!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉపయోగిస్తూ యదేచ్ఛగా, ఆవుల అక్రమ రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ముఖ్యంగా పశుగ్రాసం లేక, రైతులు మార్కెట్కు వచ్చి అమ్ముతూ ఉంటున్న పరిస్థితి. అనంతపురం నుంచి రాప్తాడు మీదుగా పళ్ళు చెక్పోస్టులను దాటుతూ బెంగళూరులోని కళేబలాలకు తీసుకెళు న్నాడని సమాచారం. సుమారు పది రోజుల క్రితం రాప్తాడు సమీపంలో ఆవుల అక్రమ రవాణాను బిజెపి నాయకులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. చాలా రోజులుగా ఆవుల అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో అక్రమ రవాణాను అరికట్టలేక పోతుండడం పలు విమర్శలకు తావిస్తోంది.

## ఎమ్మెల్యే సొంత నిధులతో పాఠశాల భవనాల నిర్మాణం ప్రారంభం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాలవాయి గ్రామంలో గ్రామ ప్రజలందరూ కలసి స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబుని జూలై 18వ తేదీన కలిసి, మా విద్యార్థులకు తరగతి గదులు కొరత ఉంది, కొత్త తరగతి భవనాలు, అలాగే నాణ్యమైన విద్య కావాలని, ఆగిపోయిన భవనాలను పూర్తిచేయాలని ఎమ్మెల్యేని అడగడం జరిగినది. అడిగిన వెంటనే మంచి హృదయంతో స్పందించి తన సొంత నిధులతో (50 లక్షలు) పాఠశాల భవనాలను పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఎమ్మెల్యే చెప్పిన మాట ప్రకారము బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలవాయి గ్రామంలో కొత్త తరగతి భవనాల పనులు ప్రారంభమైనాయి. గ్రామ ప్రజలందరూ తమకు ఎన్ని సమస్యలు ఉన్నా పాఠశాల ప్రథమ ప్రాధాన్యంగా భావించి ఈ విజయం సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్, గ్రామ ప్రజలు, సర్పంచ్ నాగరత్నమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంత రాయుడు సంతోషం వ్యక్తం చేశారు.

## పింఛన్ కోల్పోయిన దివ్యాంగులు కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** సదరన్ క్యాంప్ ద్వారా వైద్య ధ్రువీకరణ పత్రం పొంది పింఛన్ కోల్పోయిన లబ్ధిదారులు జిల్లా కేంద్రంలో నేడు జరుగనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యాలయానికి తరలిరావాలని వికలాంగుల సంఘం నాయకులు రామయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టండి

### మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కత్తెర పురుగు మొక్కజొన్న సుడులోకి పోయి అక్కడ ఉన్న పత్ర హరితాన్ని గోకి తింటుందని, తద్వారా మొక్క ఎదుగుదలతో పాటు కంకులు రావడం కూడా ఆగిపోతుందని, పురుగు నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఏవో రామకృష్ణుడు తెలిపారు. బుధవారం మండలంలోని రాయంపల్లి గ్రామంలో ఏవో రామకృష్ణుడు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖరీఫ్ లో సాగైనా అన్ని పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేయాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. అధిక వర్షాలకు నష్టపోయిన పంటలను గుర్తించి, బాధిత రైతు వివరాల జాబితా సిద్ధం చేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో సాగైనా మొక్కజొన్న , వేరుశనగ పంటలను పరిశీలించారు. ప్రస్తుతం వేరుశనగ జింక్, ఐరన్ లోపం ఉన్నందున ఈ దాతు లోపానికి జింక్ సల్ఫేర్, ఐరన్ సల్ఫేట్ స్ప్రే చేయాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమామ్ మెక్టిన్ బెంజో ఎయిట్ 250 గ్రాములు ఎకరానికి 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కోరాజిన్ పౌడర్ 34 గ్రాములు 160 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగు ఉధృతి తగ్గుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వెంకటనారాయణ, రైతులు ఓబుల్ రెడ్డి, సత్యప్ప, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని టూవీలర్ వాహనాన్ని సిజ్ చేసిన కూడేరు సీఐ రాజు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం పక్కన ఉన్న టీ స్టాల్ ముందర గత మూడు రోజుల నుంచి వదిలి వెళ్ళిపోయిన బజాజ్ డిస్కవరీ ఏపీ 04.3194 టు వీలర్ బండిని కూడేరు సీఐ రాజు బుధవారం సీజ్ చేశాడు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుంచి బండి ఇక్కడ ఉన్న విషయాన్ని గమనించిన స్థానికులు సమాచారాన్ని ఇవ్వడంతో బండిని సీజ్ చేసినట్లు తెలిపారు. బండి యొక్క నంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తామని సిఐ విలేకరులకు తెలిపారు.

## ఎమ్మెల్యేకు నీరాజనం పలికిన నాగిరెడ్డిపల్లి ప్రజలు

### మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు రాకతో నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలు నీరాజనం పలికారు. మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం మారమ్మ జాతర పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు కు మాజీ జడ్పిటిసి వెంకటేశులు, సర్పంచ్ సందీప్ ఆధ్వర్యంలో భారీగా ప్రజలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ గ్రామంలోని ప్రజలను నాయకులను వారి నివాసాలకు వెళ్లి సాధారణ వ్యక్తిగా ప్రజలలో మమేకమై, ఆ గ్రామంలోని సమస్యలతో పాటు గ్రామం అభివృద్ధికు ప్రజలందరూ తోడ్పడాలని నాగిరెడ్డిపల్లి ప్రజలకు ఎమ్మెల్యే హితవు పలికారు.

## పెన్నహోబిలంలో వైభవంగా ఉట్లమాను మహోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వేదికగా విశ్వా వసు నామ సంవత్సరం, శ్రావణమాసం, ద్వాదశి బుధవారం ఉట్ల మాను మహోత్సవం భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉట్ల ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. దేవాలయ తూర్పు ద్వారం మహా రథం వద్ద ఉట్లమాను ను ప్రతిష్టించి, శాస్త్రోక్తంగా విశేష పూజలు జరిపారు. అనంతరం ఆమిద్యాల నుంచి బాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా వచ్చిన శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి వారి ఉత్సవమూర్తులకు స్వాగతం పలికి, ఉట్లమాను వద్ద కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి భక్తులు పవిత్ర స్నానం ఆచరించి ఉట్లమాను ఎక్కి ఉట్టి కొట్టి ప్రసాదం స్వీకరించారు. తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను ఆమిద్యాలకు చేర్చారు. ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు మాట్లాడుతూ శ్రావణమాసం కృష్ణాష్టమి అనంతరం అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉట్లమాను పరుష నిర్వహించడం ఆనవాయితీ అని గుర్తు చేశారు. ఉట్లమాను మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు, రాఘవేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

### నేడు నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

### మండల రైతుల సమస్యలు తీర్చనున్న రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం విద్యుత్ సరఫరా వల్ల ఇబ్బంది పడుతున్న మండలం పలు గ్రామాల రైతుల విద్యుత్ తీవ్రమైన కష్టాలు పడుతుండడంతో వారి సమస్యను గుర్తించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకొని నేడు ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నెలకొల్పిన విద్యుత్ సబ్స్టేషన్ ను నేడు 21/08/2025వ తేదీన మధ్యాహ్నం 12:45 గొరిదిండ్ల గ్రామంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు మండల టిడిపి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు పేర్కొన్నారు. కావున ఆత్మకూరు మండలంలోని తెదేపా నాయకులు, క్లస్టర్లు, ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు, గొరిదిండ్ల సబ్ స్టేషన్ పరిధిలో రైతులు ప్రతి ఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

## మహిళలకు టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

### ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి



కూడేరు మేజర్ న్యూస్:- కూడేరు మండలంలోని ఉదరిపి కొండ గ్రామంలో బుధవారం జనశక్తి సంస్థ సహకారంతో మహిళల కోసం టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జన శిక్షణ సంస్థ సహకారం తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని,ఆ శిక్షణ డైరెక్టర్ సౌదాగర్ కూ ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంల ఐసిడిసి సీడీపీఓ శ్రీదేవి జనశిక్షణ సంస్థ డైరెక్టర్ షోదగర్, పి ఓ రషీద్,సిపిఓ ఉపేంద్ర, సూపర్ వైజర్. సురేఖ, అంగన్వాడీ టీచర్ శ్యామల మహిళా శిక్షకులు పాల్గొన్నారు.

ఆర్డిటి ఫైల్స్ చాప్టర్ 1

# అనంత విద్యాధార ఆర్డీటీ..



కరవు కాటకాలు కడు పేదరికంతో కునారిల్లుతున్న అనంతను ఆదుకునేందుకు నడుం బిగించిన ఆర్డిటి సంస్థ చేపట్టిన అనేక కార్యక్రమాలలో విద్యకు పెద్దపీట వేసింది. వేలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా వందలాది కుటుంబాలను పేదరికం నుంచి బయటకు వేసిన దార్శకత ఆర్డిటి చిత్తశుద్ధికి అర్థం పడుతుంది. అలాంటి ఆర్డిటి సంస్థకు ఇప్పుడు గడ్డుకాలం ఏర్పడింది.

అక్షరాస్యతను పెంచడంలో ఆర్డిటి బేష్..

వేలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన సంస్థ...

వందలాది కుటుంబాలను పేదరికం నుంచి బయటకు వేసిన దార్శకత

ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ లైసెన్స్ పునరుద్ధరణ పైనే 'అనంత' ఆశలు...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని విన్నపాల వెల్లువ..



దీంతో 2021 నుండి ఆర్డిటి సేవలు మందగిస్తూ వస్తున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆర్డిటి సెట్ కూడా నిలిపివేసే స్థితికి చేరుకుంది. ఫలితంగా వేలాదిమంది విద్యార్థులపై ఈ ప్రభావం పడుతుంది. ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ లైసెన్స్ పునరుద్ధరణ పైనే 'అనంత' ఆశలు ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ఇక్కడి ప్రజలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నేతలు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు విన్నవిస్తున్నారు. ఆర్డిటి సేవలు పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిస్తూ.. ఆర్డిటి విద్యారంగం ద్వారా అందించిన సేవలను నేటి దినపత్రిక సూర్య మరోసారి పాఠకుల ముందుకు తీసుకొస్తోంది.

■ అనంతపురం విద్య మేజర్ న్యూస్

### ఆర్డిటి సేవలు పునరుద్ధరణకు కేంద్రం సహకరిస్తుందన్న విశ్వాసం ఉంది..

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు..



ఆర్డిటి ఎఫ్‌సిఆర్ ఏ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అనంతపురం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేసిన విషయం విధితమే. కరవు జిల్లాలో విశేష సేవలు అందిస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డిటి ఎఫ్ సిఆర్‌ఏ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్న ఆశాభావం మాకుంది. కూటమి ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా ఉందని ఆలం నరసా నాయుడు అన్నారు.

### వేలాదిమంది పేద విద్యార్థులపై ప్రభావం..

ఆర్డిటి పరిరక్షణ జేఏసీ చైర్మన్ సాకే హరి..



ఆర్డిటి ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి వేలాదిమంది దళిత గిరిజన బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు చెందిన వేలాదిమంది ప్రతిభగల పేద విద్యార్థులకు విద్యా చేయూతను అందిస్తోంది. అలాంటి సంస్థకు విదేశీ నిధులు రాకుండా నిలుపుదల చేయడం ద్వారా ఇప్పుడు ఆ సేవలు ఆగిపోయే పరిస్థితి దాపురించింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధరించే విధంగా కృషి చేయాలని సాకేహరి డిమాండ్ చేశారు.

### ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధరణకు ప్రభుత్వాలు చొరవ చూపాలి..

వైసిపి రాష్ట్ర కార్యదర్శి, బిసి సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్



రాయలసీమ అందున అనంతపురం వంటి కరవు జిల్లాలో ఉన్నత విద్యను చదివే ఆర్థిక స్తోమత లేక ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అలాంటి క్రమంలో ఆర్డిటి పేద విద్యార్థులకు విద్య చేయూతనిచ్చి ఉన్నత విద్య అభ్యసించేలా తోడ్పాటునందిం చింది. అలాంటి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధర ణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని రమేష్ గౌడ్ కోరారు.

### అనంత అక్షరాస్యతను పెంచడంలో ఆర్డిటి కృషి గణనీయం..

సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్..



అనంత అక్షరాస్యతను పెంచడంలో ఆర్డిటి కృషి గణనీయమైనది. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు విద్యతో పాటు బహుముఖ నైపుణ్యాలు నేర్పించి వారు జీవితాల్లో స్థిరపడేలా చేశారు. వేలాదిమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆర్డిటి సేవలు పునరుద్ధరింపజేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో అధికార కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసిపి ఆర్డిటి అంశంపై బలంగా పట్టుపట్టాలి.

- 3000 గ్రామాల్లో కమ్యూనిటీ డెవలప్మెంట్ కమిటీ సిఫారసుల ద్వారా ప్రతి ఏటా 13వేల మందికి పదివేల నుండి రూ. 15 వేల వరకు చేయూత..
- ఏఎన్ఎం జిఎన్ఎం పాలిటెక్నిక్ మెడిసిన్ బీఫార్మసీ డి ఫార్మసీ అగ్రికల్చర్ హార్టికల్చర్ వెటర్నటీ వంటి కోర్సులు చేసే విద్యార్థులకు సహాయం..
- 1200 గ్రామాల్లో 54 వేల మంది విద్యార్థులకు ట్యూషన్లు..
- 2 వేల ఆర్‌డిటి స్కూల్ బిల్డింగ్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం..
- 2004 నుండి ఆర్డిటి సెట్ ద్వారా ప్రతి ఏటా 360 మంది విద్యార్థులకు ఉచిత ప్రైవేట్ కార్పోరేట్ ఉన్నత విద్య
- స్పెషల్ ఎడ్యుకేషన్ స్కీం ద్వారా ఇప్పటివరకు 5,500 మందికి లబ్ధి.
- ఆర్డిటి స్పెషల్ ఎడ్యుకేషన్ ద్వారా 289 మంది విద్యార్థులకు మెడిసిన్ సీట్లు
- 125 మంది విద్యార్థులకు ఎన్ఐటీలో అడ్మిషన్లు
- ఇండియా ఫర్ ఇండియా స్కీం ద్వారా తల్లిదండ్రులు లేని 1700 విద్యార్థులకు ఆర్డిటి విద్యా చేయూత
- ఆర్డిటి సెకండ్ క్యాంపస్ ప్రొఫెషనల్ స్కూల్లో 1500 మంది ఎన్రోల్
- ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా ఫారన్ లాంగ్వేజెస్ బోధన
- అనంతపురం పాలిటెక్నిక్ కళాశాలలో 300 మంది విద్యార్థులకు సరిపడా హాస్టల్ నిర్మాణం
- అనేక గ్రామీణ ప్రాంతాల పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం
- ఆర్డిటి ద్వారా విద్య చేయూత ను పొంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన వారు ఇప్పుడు ఏటా రూ. 80 కోట్ల రూపాయలు ఆర్జిస్తుండడం విశేషం

## అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం



▸▸ మొదటి పేజీ తరువాయి

కులాలకు అతీతంగా పదవులు కేటాయించడం జరిగిందన్నారు. పార్టీకి కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుమ్మనూరు కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, మండల కన్వీనర్ బర్థివలి, రాజా, రామాంజి, లాయర్ సోమశేఖర్, నాయకులు తిమ్మప్ప, రామచంద్ర మద్దిలేటి, నారాయణ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి పల్లాసాంబ శివయాదవ్, సర్పంచ్ లింగమయ్యతో పాటు టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన.. బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు ఉత్సవాలు

తాషా వాయిద్యాల నడుమ గంధం ఊరేగింపు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో హిందూ, ముస్లింల మతసామరస్యానికి ప్రతీక గా జరిగే పాక్ దామన్ - హజరత్ సయ్యదున్నిసా బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు ఉత్సవాలు తాషా వాయిద్యాల నడుమ బుధవారం సాయంత్రం వైభవంగా ప్రారంభమయ్యాయి. దర్గా కమిటీ ప్రెసిడెంట్ హూతూరు భాష మత పెద్దలు, కమిటీ ప్రతినిధులతో కలిసి ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని మొదటి రోజు గంధం ఊరేగింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఆనవాయితీ ప్రకారం సాయంత్రం కీర్తిశేషులు అల్లప్ప రెడ్డి ఇంటి నుంచి గంధం మహెూత్సవం బ్యాండ్ మేళాలు, బాణా సంచారాలతో బయలుదేరింది. అక్కడి నుంచి పాత బజార్ కీర్తిశేషులు టి హుస్సేన్ పీరా సాబ్ ఇంటి వద్ద చేప దేవుని గుడి నుంచి గ్రామ పురవీధుల వెంబడి, భక్తజన సందోహం నడుమ గంధం మహెూత్సవం వేడుకగా కొనసాగింది.



ఉదయం అమ్మవారి దర్గాకు గంధం చేరుకోగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రెండో రోజు ఉరుసు ఉత్సవాన్ని పురస్కరించుకొని షంషేర్ ఊరేగింపు జరుగునని, హిందూ ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని దర్గా కమిటీ ప్రెసిడెంట్ హూతూరు భాష పిలుపునిచ్చారు. ఉరుసు ఉత్సవాన్ని పురస్కరించుకొని భక్తుల కాలక్షేపం కోసం 21, 22వ తేదీలలో రాత్రి 9 గంటలకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప ఖవ్వాలి పోటీ జరగనున్నట్లు దర్గా కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ కార్యదర్శి జి ఎం ఎస్ షాకీర్, ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్, ట్రెజరర్ జండా జిలాన్ భాష, టీం మేనేజర్ బళ్లారి సాదిక్, హిందూ, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దివ్యాంగుల పింఛన్ల రీ-వెరిఫికేషన్‌పై ఆందోళన పడకండి

### – మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నకిలీ దివ్యాంగుల పెన్షన్లను రద్దు చేయుటకు మరల రీ-వెరిఫికేషన్ ను చేపడుతుంది. దివ్యాంగుల అందరూ తమ పెన్షన్లు తొలగిస్తారని ఆందోళనతో మున్సిపల్ కార్యాలయంలోని చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ ని కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చాలావరకు దివ్యాంగుల పెన్షన్ల విషయంలో నకిలీ సదరం సర్టిఫికెట్లలో పర్సంటేజ్ తో పెన్షన్లను తీసుకుంటున్నారు. దీనివలన అర్హులుగా ఉన్న వారికి పెన్షన్ రాకపోగా అనర్హులుగా ఉన్నవారు పెన్షన్ తీసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అర్హులున్న దివ్యాంగులందరికీ పెన్షన్ పునరుద్ధరణ చేయుటకు అన్నిచోట్ల రీ-వెరిఫికేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ రీ-వెరిఫికేషన్ వలన దివ్యాంగులుగా ఉన్న లబ్ధిదారునికి వందశాతం పింఛను అందుతుందని, లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. అలాగే అంగవైకల్యం కలిగి ఉండి సచివాలయాల్లో సదరం సర్టిఫికెట్ కి స్లాట్ బుక్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## నూనె గింజల పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపాలి

### – ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నూనె గింజల పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపాలని వ్యవసాయ శాఖ అనంతపురం డివిజన్ ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ సూచించారు. కార్డ్ ఎఫ్ పి ఓ సంస్థ జాతీయ ఆహార భద్రత మిషన్ – నూనె గింజల పథకం క్రింద ఆముదం విత్తనాల వేల్యూ చైన్ క్లస్టర్ ద్వారా రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలంలోని కోడిమి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఉచిత నూనె గింజల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూనె గింజల పంటల విస్తీర్ణం పెంచటం కోసం , నాణ్యమైన నూనె ఉత్పత్తి అందించడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. రైతులందరూ కూడా ఉచితంగా నూనె గింజలను పొంది... పంటల సాగు చేసి మంచి దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సులోచనమ్మ, అనంతపురం ఏవో ఏ వెంకట్ కుమార్ , ఏఈఓ మల్లికార్జున , రైతు సేవ కేంద్ర సిబ్బంది సాయి ప్రమోద్ , రైతులు శ్రీనివాస్,అనిల్ చౌదరి , రవీంద్ర,కార్డు సంస్థ నుండి అమరనాథ రెడ్డి,నిర్మల, భాస్కర్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటిలో విద్యార్థి ఆరంభ కార్యక్రమం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎస్ ఆర్ ఐ టి కళాశాలలో విద్యార్థి ఆరంభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం పలు కార్యకలాపాలు, అవగాహన సదస్సులను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి యోగ సెషన్లునాప్టెల్ (స్వయం), ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్, యన్ ఎస్ ఎస్, యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ పై అవగాహన కార్యక్రమాలు. వృత్తి అవకాశాల కోసం కమ్యూనికేషన్ నైపుణ్యాలు , వ్యక్తిత్వ వికాసం పై సెషన్లు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వం మరియు ప్రజా ప్రసంగ నైపుణ్యాలను పెంపొందించేందుకు షట్టర్‌బగ్స్ క్లబ్ మరియు టోస్ట్‌మాస్టర్స్ క్లబ్ పై పరిచయం. క్రమశిక్షణ మరియు యాంటీ-రాగింగ్ కమిటీలు గురించి అవగాహన, భద్రమైన మరియు గౌరవప్రదమైన క్యాంపస్ వాతావరణం కోసం. విద్యా ప్రయాణానికి అవసరమైన మార్గదర్శకాన్ని అందించే అకాడెమిక్ రెగ్యులేషన్స్ గురించి సూచనలు ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పై సెషన్, ఆత్మజ్ఞానం మరియు వ్యక్తిగత సంబంధాల ప్రాధాన్యతను తెలియజేసింది. ఈ కార్యక్రమాలు విద్యార్థులు కొత్తగా నేర్చుకునే వాతావరణానికి అలవాటు పడటానికి, జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి, ఆత్మవిశ్వాసంతో, బాధ్యతతో కూడిన సమగ్ర వ్యక్తులుగా తీర్చిదిద్దుకోవడానికి దోహదపడ్డాయి.

## రేపు సినీ నటుడు మంచు మనోజ్ రాక



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హేమావతి సిద్దేశ్వర స్వామి దేవాలయానికి సినీ నటుడు మోహన్ బాబు తనయుడు మంచు మనోజ్ దంపతులు ఈనెల 22వ తేదీ విచ్చేస్తున్నట్లు స్థానిక టిడిపి నాయకులు కుమార్ స్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, పంచాయతీ టిడిపి కన్వీనర్ తిప్పజ్జ, మాజీ ఎంపిటిసి శివకుమార్ లుతెలిపారు. వీటితోపాటు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కూడా ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# దివ్యాంగుల ఆందోళన

### – నగరంలోని డిఈఐసి వద్ద నిరసన – డబ్బులు వసూలు చేసి అనర్హులుగా చూపారని ధర్నా



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని డిఈఐసి వద్ద బుధవారం ఉదయం బుక్కరాయసముద్రంకు చెందిన దివ్యాంగులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రీ వెరిఫికేషన్కు సంబంధించి అర్హత లేకపోయినా అర్హులుగా గుర్తించేందుకు తమ నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిన ఇఎన్టి టెక్నీషియన్లు తమకు అనర్హులుగా నోటీసులను సచివాలయం ద్వారా అందించారని తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. తాము రీ వెరిఫికేషన్ సమయంలో వెరిఫికేషన్ కు హాజరైన సందర్భంలో తమను అర్హులుగా గుర్తిస్తామని ఒక్కొక్కరినించి పదివేలు అందించాలని వారు ఆదేశించారని అయితే రీ వెరిఫికేషన్ అయిపోయి ప్రస్తుతం సచివాలయాలలో తమను అనర్హులుగా గుర్తిస్తూ తమ పెన్షన్ సెప్టెంబర్ నుంచి పెన్షన్లు అందించమని తెలిపారు అన్నారు. దీంతో ఆనాడు తమ నుంచి డబ్బులు వసూలు చేసిన సంబంధిత టెక్నీషియన్లు విధులు నిర్వహిస్తున్నామని తెలుసుకొని పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న లబ్ధిదారులు నిరసనను వ్యక్తం చేశారు. తాము చెల్లించిన డబ్బులు వెనక్కి అందించాలని అదేవిధంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసనను వ్యక్తం చేశారు.

**పట్టించుకోని డిసిహెచ్ఎస్ అధికారి**

రీ వెరిఫికేషన్ పేరుతో భారీగా డబ్బులు వసూలు చేసిన వారిని తిరిగి విధులలో నియమించి డిసిహెచ్ఎస్ అధికారి కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో వారితో ఈయన భాగస్వాముడిగా ఉన్నాడని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డిసిహెచ్ఎస్ పరిధిలో జరుగుతున్న అనేక అక్రమ వ్యవహారాలలో కనీసం స్పందించకుండా మొద్దు నిద్రను వీడకుండా వ్యవహరిస్తున్న అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో ఈ వ్యవహారంపై నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించిన నేపథ్యంలో వారిపై చర్యలు చేపట్టారు. వారిని విధులకు కేటాయించకుండా కేవలం ఆసుపత్రులకే పరిమితం చేశారు. కానీ ప్రస్తుతం డీసీహెచ్ఎస్ గా వ్యవహరిస్తున్న అధికారి వాటిని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారితో ఈయన అక్రమంగానే సంపాదించడానికి ఇలాంటి వ్యవహారం కొనసాగుతోందని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సదరు ఉద్యోగులను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# విద్యుత్ సంస్థకు వినియోగదారులే దేవుళ్లు

### – వినియోగ దారులకు సంతృప్తికర సేవలు
### – ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ విద్యుత్
### – ఎస్పీడీసీఎల్ సిఎండి కే సంతోష్ రావు



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** విద్యుత్ సంస్థకు వినియోగదారులే దేవు ళ్ళని, వారికి సంతృప్తి కర సేవలు అందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్పీడీసీఎల్ సిఎండి కే సంతోష్ రావు పేర్కొ న్నారు. వినియోగ దారులకు విద్యుత్ సరఫరా నిరంతరాయముగా అందించా లనే సంకల్పంతో సంస్థ అధికారులు, సిబ్బంది పని చేయాలని ఆయన పిలుపుని చ్చారు. బుధవారం స్థానికంగా జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. సమావే శానికి సిజిఎం ఓ ఎం డిఎస్ వరకుమార్, సత్య సాయి జిల్లా ఎస్ఈ కె. సంపత్ కుమార్ , పుట్టపర్తి ఈ ఈ శివరాం, హిందూపూరం, కదిరి ఈ ఈ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో జరిగిన సానుకూల ప్రజా అవగాహన, సమీక్ష సమావేశం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా సరైన వోల్టేజ్ విద్యుత్ అందుతోందా? లేదా? విద్యుత్ సిబ్బంది మీకు అందుబాటులో ఉన్నారా? అనే అంశం పై రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వేలో పుట్ట పర్తి, కదిరి డివిజన్ లలో కొన్ని మండలా లలో సరైన ఫీడ్ బ్యాక్ రాలేదన్నారు. వినియోగదారులకు సంతృప్తి కరమైన సేవలు అందిచడమే ప్రధాన కర్తవ్యంగా పనిచేయాలని కోరారు. వినియోగ దారులే మనకు దేవుళ్ళు వారికి సరైన సేవలు చేయడమే మన బాధ్యత అని అందులో పురోభివృద్ధి లేకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటా మని సిఎండి హెచ్చరించారు. లిపి ఎం సూర్య ఘర్ పై ప్రతేక దృష్టి సాదించాలిలి అలాగే పీఎం సూర్య ఘర్ సోలార్ విద్యుత్ కు సంబంధంచి ఏస్సీ, ఎస్టి వినియోగ దారు లు మునుపు రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారని వారి దగ్గర నుంచి మ్యాండేటరీ ఫామ్స్ కలెక్ట్ చేయా లనీ, యుద్ధ ప్రాతి పదికన చేయాలని సీఎండీ ఆదేశించారు. ప్రభుత్వం వారు ఎస్సీ, ఎస్ టి వినియోగ దారులకు ఫ్రీ గా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తున్నా రని, అలాగే బీసీ కులాల వారికీ రూ. 20 వేల అదనంగా సబ్సిడీ ఇస్తున్నారని ఆయన వివరించారు. ప్రభు త్వం ఎంతో సాను కూల దృకృతంతో ఈ పని చేస్తోందని అధికారులు వెంటనే సంబంధిత ఫారాలు తీసుకొని, రెండు రోజుల లోపల పూర్తి స్థాయిలో అందించాలని తెలిపారు. ఇదే సందర్భంలో జిల్లాలో పారిశ్రామి కరణకు స్వీకారంలి శ్రీ సత్యసాయి జిల్లాలో పారిశ్రామికరణకు చుట్టామని, ఇందులో భాగంగా జిల్లాలో ఆర్ డి ఆర్ ఎస్ ఎస్ 222 ఫీడర్లకు రూ.500 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని, పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎండీ వివరించారు.

# ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### – చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పద్మ విభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను అనంతపురంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అహుడా చైర్మన్ టీసి వరుణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భవాని రవికుమార్ మాట్లాడుతూ.. అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అంటూ చిరంజీవి ఇచ్చిన పిలుపుమేరకు మెగా అభిమానులు సినిమాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటారన్నారు. మెగాస్టార్ చిరంజీవి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, తెలుగు ప్రజలకు విశేష సేవలు అందించాలని భవాని రవికుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు చలపతి, రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్, సీనియర్ అభిమానులు చంద్ర మౌళి, సురేష్ శామీర్ జెకె రమేష్ వెంకట్ నారాయణ సంపత్ టింకు, లోకేష్ సాయి చరణ్ చిన్న విజయ్ కృష్ణ మాధవ్ వరుణ్ కుమార్ వెంకీ పునీత్ కిషోర్ సాయి శ్రీకాంత్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -వైద్యాధికారి శివకృష్ణ



రాప్తాడు మేజర్ న్యూస్ : గర్భవతులకు పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గర్భవతులకు వైద్యాధికారి శివకృష్ణ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి శివకృష్ణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పళ్ళ రసాలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని డ్రై ఫ్రూట్స్ ద్వారా ఐరన్ కాల్షియం విటమిన్స్ అందుతాయని సూచించారు అనంతరం వైద్య పరీక్షల కోసం వచ్చిన 80 మంది గర్భవతులకు దాతలు చంద్రకాంత్ ,కళ్యాణ్ సోదరులు సహకారంతో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ,ఆశాలు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవి గ్రీన్ పవర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తనిఖీ



తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి మండల పరిధిలోని గన్నేవారిపల్లె కాలనీ కడప రోడ్ లో ఉన్న ఎంవి గ్రీన్ పవర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ యూనిట్ ను అనంతపురం నుండి, డీఎస్ఓ. వెంకటేశ్వర్లు , ఏడిఏ రవి, ఆర్.వి,ఈఓ సీఐ శ్రీనివాసులు ,ఆర్.వి ,ఈఓ ఎఓ వాసు ప్రకాష్ మరియు మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు మంగళవారం విజిట్ చేయడం జరిగింది. గ్రీన్ పవర్ యూనిట్లో సబ్సిడైజ్డ్ యూరియా వినియోగిస్తున్నారా అని తనిఖీ చేయడం జరిగింది. అక్కడ సబ్సిడీ యూరియా వినియోగించలేదని వారు టెక్నికల్ గ్రేడ్ యూరియా వినియోగిస్తున్నారని నిర్ధారించడం జరిగింది. అలాగే టెక్నికల్ గ్రేడ్ యూరియాను వినియోగించి డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్యూయల్ తయారు చేయడం జరుగుతుందని గుర్తించడం జరిగింది.

## ప్రమాణస్వీకారోత్సవంకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు



పామిడి, మేజర్ న్యూస్ : గుత్తి మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి బుధవారం వైస్ ఛైర్మన్ కొట్టం మాలిక్ బాషా, డైరెక్టర్లు నక్కా హరికృష్ణ, వెంకటేష్, ఇజంత్కర్ కృష్ణాబాయి, చాకలి రత్నమ్మ, కవిత, మజ్జిగ భారతిలతో కలిసి తెలుగు తమ్ముళ్లు ప్రత్యేక వాహనాలలో భారీగా తరలివెళ్లారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ సముచిత స్థానం కల్పించారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌనివారిపల్లి సింగిల్ విండో ఛైర్మన్‌కు సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం గౌని వారి పల్లి సహకార సంఘం సింగల్ విండో ఛైర్మన్ గా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం టిడిపి నాయకులు సహకారంతో బాధ్యతలు చేపట్టిన సీనపల్లి రవి మోహన్ కు గోరంట్ల ముస్లిం మైనార్టీలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీనపల్లి చేరుకొని పూలమాలలు శాలువతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గౌని వారి పల్లి గ్రామానికి చెందిన తిరుపాల్ గోరంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మైనార్టీలు వారి స్వగృహంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు, మైనార్టీ టిడిపి నాయకులు షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ నబీరసూల్, టిడిపి నాయకులు అమానుల్లా, రఫీక్, ఉస్మాన్ ఖాన్, జిలాన్, నయాజ్, శ్రీని వాససింగ్, అలాగే టీడీపి రోహిత్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాలస ముద్రం పంచాయితీ రాగిమకు లపల్లి గ్రామంలో కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు భాస్కర్ రెడ్డి డా ఏం శ్రీనివాస చారి మొక్కజొన్న, వేరుశనగ పంట పొలాలను సందర్శించారు. వారు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. మొక్కజొన్నలో జింక్ లోపం సవరణకు చిలేటెడ్ జింక్ 2 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని 2 సార్లు పిచికారీ చేసుకోవాలి. అలాగే వేరుశనగలో జింక్ మరియు ఐరన్ లోప నివారణకు చిలేటెడ్ జింక్ మరియు చిలేటెడ్ ఐరన్ ను 2 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. ఆకుమచ్చ తెగులుకు మంకోజాబ్ 2.5 గ్రాములు లేదా కస్టోడియా 1.5 ఎం ఎల్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి అని శాస్త్రవేత్తలు రైతులకు సూచనలు చేశారు.రైతులు బాలకృష్ణ ,మూర్తి, ఆనందప్ప , రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీడర్ ఛానల్ పనులకు భూమిపూజ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సుమారు 8 చెరువులకు హంద్రీనీవా కాలు వ నీటిని తరలించడానికి చేపట్టిన ఫీడర్ ఛానల్ పనులను బుధవారం మండల పరిధిలోని ఎం. కొట్టా ల వద్ద గల హంద్రీనీవా కాలువ సమీపాన తెలుగుదేశం నాయ కులు, అధికారులు భూమిపూజ నిర్వహించారు. వర్షాభావ పరిస్థితి కారణంగా మండల పరిధిలోని పలు చెరువులకు చాలినంత వర్షపు నీరు అందక చెరువు క్రింద గల ఆయకట్టు భూములు విధులుగా మారుతు న్నాయని పలు రైతులు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తేవడంతో మండల రైతాంగ సంక్షేమం, చెరువు ఆయకట్టు స్థిరీకరణ నిమిత్తం మండల పరిధిలోని ఎం.కొట్టాల సమీపానగల హంద్రీనీవా కాలు ద్వారా నీరు అందించడానికి చర్యలు చేపడతామని పరిటాల శ్రీరామ్ ఇచ్చిన హామీ మేరకు బుధవారం ఫీడర్ ఛానల్ పనులను ప్రారంభించారు. ఈ ఫీడర్ ఛానల్ ద్వారా ముదిగుబ్బ చెరువు, వడ్డెనుకుంట నుండి కుడివైపున వలిమి చెర్లోపల్లి, సంకేపల్లి, చెరువులకు, వడ్డెను కుంట నుండి జిల్లేడు బండ వాగులోకి అటు నుండి సప్లై ఛానల్ ద్వారా గుంజేపల్లి, బీడీ మర్రి, ఒలిమి చెర్లోపల్లి , బ్రాహ్మణ పల్లి, నాగల గుబ్బల తదితర చెరువులకు



హంద్రీనీవా నీటిని నింపడం వలన చెరువుల ఆయకట్టు సాగు పెరిగే అవకాశం ఉంది. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, క్లస్టర్ ఇంచా ర్జ్ మనోహర్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, బిజెపి నాయకులు సోమల ప్రకాష్, మల్లికార్జున, శివ, సిరి గారి పల్లి రాజు, సూర్య నారాయణ, చంద్ర, నారాయణస్వామి, హెచ్ఎన్ఎస్ఎస్ డి ఈ ప్రసాద్ రావు, జేఈ గురు ప్రసాద్, ఏఈఈ షబానా, కాంట్రాక్టర్ సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి క్రికెట్ పోటీలు

### - అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ - ప్రారంభించిన మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో నిర్వహిస్తున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్, ధర్మవరం మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ లు పాల్గొన్నారు. డీఎస్పీ హేమంత్ కుమార్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో పోతుకుంట బ్లూ కాప్స్ మరియు టీమ్ ఛత్రపతి జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పోతుకుంట బ్లూ కాప్స్ జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన తలారి మోహన్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తరువాత బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ రావు టాస్ వేసి రెండవ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో సేవ్ ఫార్మర్స్ జట్టు ఘనంగా రాణించి ఘని - %శ×% జట్టుపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఇర్ఫాన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ, మంత్రి సత్యకుమార్ యాదవ్ ల జన్మదినాల సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణం. . టోర్నమెంట్ సీజన్-2లో మరిన్ని ఉత్కంఠభరితమైన



పోరులు జరగనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, డి.ఎస్.పి హేమంత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఓబులేసు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ధర్మవరం ఆర్డిటి ఏ.టి.ఎల్. శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్, కోచ్ పృధ్వి, కోచ్ అనిల్, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ్ రావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, గంగాధర్, చిన్న లింగమయ్య, అంజి, కృష్ణాపురం జమీర్, సోమ్లా నాయక్, మహిళ నాయకురాలు, పాల్గొన్నారు.

## సింగిల్ విండో అధ్యక్షులుగా రవి బాధ్యతలు స్వీకరణ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గౌని వారిపల్లి సింగిల్ విండో అధ్యక్షులుగా సినప్పల్లి రవి బాధ్యతలు స్వీకరించారు. సహకార బ్యాంక్ లోని తన కార్యాలయలానికి వెళ్లి సిబ్బందితో బ్యాంక్ వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయ న వారితో మాట్లాడుతూ రైతులకు కావలసిన రుణాలు అందిం చడంలో అలసత్వం వహించరాదని ఆయన సూచించారు.

## రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మురళి దేశాయి



హిందూపురం మేజర్ న్యూస్: మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన బ్రాహ్మణ సాధికార సమితి సర్వసభ్య సమావేశంలో నూతనంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన బుచ్చి రాంప్రసాద్ ను హిందూపురం తెలుగుదేశం నాయకులు టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి సత్యసాయి జిల్లా కన్వీనర్ మురళి దేశాయి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూలమాలలతో, శాలువాలతో సన్మానించి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## దివ్యాంగుల పెన్షన్లలో అర్హులకు అన్యాయం జరగదు..

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



గార్లదిన్నె మేజర్ న్యూస్: వికలాంగుల పెన్షన్ల విషయంలో అర్హులైన వారికి ఎటువంటి అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాను. కొంతమంది అర్హులైన వారి పెన్షన్లు పొరపాటున ఆగిపోయినట్లు మా దృష్టికి వచ్చింది వారు ఆందోళన చెందన వసరం లేదు. వారి సమస్యలను కూడా పూర్తి స్థాయిలో పరిశీలించి, తగిన న్యాయం చేయడం జరుగుతుంది అనే సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొంత మంది వికలాంగులు అనర్హులైన వారికి వయస్సు 60 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయబడును, ఇంకనూ అనర్హుల్లో కొంతమంది వితంతువులు ఉన్నారు వారికి కూడా త్వరలోనే అవకాశం కల్పిస్తారు, ఈ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రభుత్వం కేవలం అనర్హులను తొలగించడానికి మాత్రమే చేపట్టడం జరిగింది. కానీ అర్హులైన వారికి అక్కడక్కడ అన్యాయం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యతను మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. అందుకే అర్హులైన వారికి మరొక అవకాశం ఇస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అర్జీ సమర్పిస్తే, మళ్లీ పరిశీలించి మీకు న్యాయం చేస్తారు. మా ప్రభుత్వం, మా సిద్ధాంతం ఒక్కటే అర్హులైన వారికి హక్కైన పెన్షన్ తప్పకుండా అందుతుంది అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.

## ప్రభుత్వ ఖాజీగా మౌలానా అల్ హాజ్ ఫజ్లుర్ రెహమాన్ సాహెబ్ నియామకం



పామిడి, మేజర్ న్యూస్ : పామిడి పట్టణ ప్రభుత్వ ఖాజీగా జిల్లా మైనార్టీస్ వెల్ఫేర్ డి పార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ జీ రామసుబ్బారెడ్డి మౌలానా అల్హాజ్ ఫజ్లుర్ రెహమాన్ సాహెబ్ను నియమించినట్లు ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ చిన్నారులకు మదరసాను ఏర్పాటు చేసి ఉచితంగా చదువు చెప్పడంపై ముస్లిం మైనార్టీలు అభినందించారు. అలాగే మతానికి అనుగుణంగా తగిన సలహాలు, సూచనలు ఇస్తూ ఐక్యతను చాటారన్నారు. అతని సేవలను గుర్తించి ఖాజీగా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్, ముస్లిం మైనార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముస్లిం మైనార్టీల ఐక్యతకు, అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎంపీడీఓ కార్యాలయం ఎదుట దివ్యాంగుల నిరసన



రొళ్ల మేజర్ న్యూస్: మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం పెన్షన్ దారులు నిరసన చేపట్టారు..అన్ని అర్హతలున్న తమ పింఛన్లు తొలగించడం దుర్మార్గమన్నారు. వీరి ఆందోళనకు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అలవిగాని హామీలు ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా, ఉన్న పెన్షన్లు కోత పెడుతోందని మండిప డ్డారు. చివరకు దివ్యాంగుల పెన్షన్లు తొలగించడానికి దిగడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం పెన్షన్ లబ్దిదారులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలన్నారు. పెన్షన్ తొలగింపు కోసం ఇచ్చిన నోటీసులను రద్దు చేసి అర్హులందరికీ యథావిధిగా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల పరిషత్ సిబ్బందికి అందజే శారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం

**– 10 ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి రూ 2.99 కోట్లు నిధులు మంజూరు**

అగళి మేజర్ న్యూస్: అగళి మండలానికి జల జీవన్ మిషిన్ పథకం కింద గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కోసం 10 ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలకు గాను సుమారు రూ. 2.99 కోట్లు నిధులు మంజూరైనట్లు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ విజయ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా అగళి గ్రామానికి రూ 37 లక్షలు, దాసే గౌడనహళ్లి గ్రామానికి రూ. 34 లక్షలు, ముక్కడం పల్లి గ్రామానికి రూ. 34 లక్షలు,రామనపల్లి గ్రామానికి రూ.33 లక్షలు, ఉల్లైకర దేవరహళ్లి గ్రామానికి రూ. 33 లక్షలు, కోడిపల్లి గ్రామానికి రూ. 33 లక్షలు,పి. బ్యా డిగెర గ్రామానికి రూ.33 లక్షలు,హుళ్లికెర గ్రామానికి రూ.33 లక్షలు, మ దూడి గ్రామానికి రూ.33 లక్షలు, గాయత్రీ కాలోని గ్రామానికి రూ. 25 లక్షలు మొత్తం మండల వ్యాప్తంగా 10 ఓవర్ ట్యాంక్ నిర్మాణాలకు గాను మూడు కోట్లు నిధులు మంజూరైనట్లు ఏఈ తెలిపారు. వచ్చే ఏడాది వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి నివారణకు గ్రామాల్లో తాగునీటి సౌకర్యానికి 10 ఓవర్ ఎడ్ ట్యాంక్ నిర్మిస్తున్నట్లు ఏఈ తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే స్థల సేకరణ చేసి గుంతలు కూడా త్రవ్వి నిర్మాణాలు చేపట్టామని ఆయన తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణం లోని వాసవి ధర్మశాల రోడ్డు హిందూపురం డివిజనల్ సహకార అధికారి , వారి కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది పట్టణంలో బుధవారం ఉదయం సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా సహకార అధికారి శ్రీ ఆర్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు బ్రహ్మాస్త్రం లాంటిదని దీనిని వినియోగించుకుని రహస్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు, పీ. ఐ. ఓ ఎన్. రాగ సుధా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో జవాబుదారీతనం, పారదర్శకతను పెంపొందించుటకు సమాచార హక్కు చట్టం ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వచ్చునని తెలిపారు. కార్యాలయ సూపరింటెండెంట్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను కాపాడటంలో సమాచార హక్కు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐవోపీ. హెచ్. శ్రీరాములు, కార్యాలయ సిబ్బంది పద్మ, బి.అనుపమ ,బి.చెన్నకేశవులు, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ సి.అమర్నాథ్ సహకార సంఘాల సీఈఓ లు రామకృష్ణారెడ్డి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## వెలుగు సిబ్బంది మహిళా సంఘాలతో మమేకం కావాలి..

**– సెర్ప్ సీఈఓ కరుణ వాకాటి..**

పుట్టపర్తి, మేజర్ న్యూస్: గ్రామీణ , పట్టణ ప్రాంతాలలోని మహిళా సంఘాలతో వెలుగు సిబ్బంది మమేకం కావాలని, వారు నిర్వహించే సమావేశాలకు కచ్చితంగా హాజరుకావాలని సెర్ప్ సీఈవో కరుణ వాకాటి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని షాదీ మహల్ నందు శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాలకు చెందిన వెలుగు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ మహిళా సాధికారతకు కృషి చేయాలని, మహిళా సంఘాల లెక్కలలో కచ్చితంగా ఉండాలని ఆమె సూచించారు. మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లను (మహిళ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు) గుర్తించి వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలన్నారు. పీఎం ఎఫ్ఎంఈ, పీఎంఈజీపి తో పాటు ఇతర రుణాల ద్వారా సహాయం అందించి ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రాజెక్ట్ లో అమలవుతున్న కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో ఎలా అమలు చేస్తున్నారు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి,




ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం అత్యంత కీలకంగా అమలవుతున్న ఏపీ ఎల్పీ -ఎన్సీపీ, మన డబ్బులు మన లెక్కలు, ఎంబీకే 2.0, లైవ్లీహుడ్ యాక్టివిటీస్ కార్యక్రమాలలో చేర్పులు మార్పులు గురించి అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో సెర్ప్ ఉన్నతి హెచ్డి డైరెక్టర్ శివ శంకర్ ప్రసాద్, శ్రీ సత్య సాయి జిల్లా డిఆర్డిఏ పిడి నరసయ్య, అనంతపురం పిడి శైలజ, రెండు జిల్లాలు చెందిన డీపీఎంలు, ఏపీఎం లు, దాదాపు 450 మంది సీసీలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిమ ఊరేగింపు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా స్థానిక ప్రబోధా సేవా సమితి, ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక మండ పంలో కొలువై భక్తు లకు దర్శన భాగ్యం కలిగించిన శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిమను బుధవారం ప్రత్యేకంగా అలంక రించిన పల్లకిలో పురవీధులలో ఊరే గించారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ప్రత్యేక మందిరంలో కొలువైన శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహానికి గత నాలుగు రోజులు గా భక్తులు ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు. బుధవారం మండల వ్యాప్తంగా గల వందలాది భక్తులు స్వామి వారి పల్లకి ముందు కోలాటాలు, నినాదాలు, మేళ తాళాల మధ్య గోపిక, గోపాలుడు వేషధారణతో నిలచి ఊరేగిం పులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో స్వామివారి పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణస్వామి, సిఐలు శివ రాముడు, శ్యామారావు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణ జయంతి వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొల్లమారనపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలను శ్రీకృష్ణ యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వైభవంగా బుధవారం నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి ఉత్సవాలను శ్రీకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించారు. యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ట్రాక్టర్లో ప్రతిష్ఠాపన చేసి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం విశేష పూజా కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గొల్ల మారనపల్లి యాదవ యువక సంఘం సభ్యులు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పత్తి దిగుమతులపై సుంకం రద్దుతో రైతులకు అన్యాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పత్తి దిగుమతులపై 11 శాతం సుఖాన్ని తక్షణమే రద్దు చేస్తూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించడం, ఈ నోటిఫికేషన్ ఆగస్టు 19 నుండి సెప్టెంబర్ 30 వరకు వర్తిస్తుందని , ఈ నోటిఫికేషన్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్తి పై దిగుమతి సుంకం తొలగించడంతో దేశవ్యాప్తంగా పత్తి రైతులకు మరణ శాసనంతో సమానం అన్నారు. దేశీయ మార్కెట్లో పత్తి ధర తప్పక పడిపోతుందని, ఫలితంగా రైతులు మరింత కష్టాలు అప్పుల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు పత్తికి మద్దతు ధర అమలు చేసి రైతాంగాన్ని ఆదుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## హెచ్ఐవిపై విద్యార్థులకు అవగాహన



తలుపుల, మేజర్ న్యూస్ : మండలంలోని కుర్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, జన జాగృతి కదిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగముగా హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలసి జీవించాలి, హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి, అలానే చెడు వ్యసనా లకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. జన జాగృతి కదిరి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివా సులు, ఏఎన్ఎం శైలజ, ఓ ఆర్ డబ్ల్యు ప్యారి, నీరజ, ఉపాధ్యాయురాలు విజయ భారతి, మలేరియా సూపర్వై జర్ నాగరాజు, ఎంఎల్ హెచ్ పి స్వాతి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## బిసిలమానేపల్లిలో రాస్తారోకో

**– న్యాయం చేస్తామంటూ అధికారులు బాధితులకు హామీ**



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలంలోని బిసల మానేపల్లి జాతీయ రహదారి నుండి సి. వెంకటాపురంకు వెళ్లే రహదారిలో రోడ్డు విస్తరణ లో భాగంగా 22 మంది ఇళ్లు పోతా యని నాలుగు సంవ త్సరాల క్రితం అధికా రులు సర్వే చేశారు. అంతే కాకుండా ఇళ్లు కోల్పోతున్న లబ్దిదా రులకు ప్రభుత్వం పరి హారం కూడా చెల్లిం చింది. అయితే ఇళ్లు కోల్పోతున్న వారికి స్థలాలు చూపించడం గాని, ఇంటి పట్టాలు మంజూరు చేయడం గాని చేయలేదు. దీంతో బుధవారం వెంకటాపురం రోడ్డును వెడల్పు చేయడం కోసం అధికారులు సర్వే చేస్తుండగా ఇళ్లు కోల్పోతున్న వారు సర్వేను అడ్డుకు న్నారు. అనంతరం అధికారులపై ఆగ్ర హించి నిరసన వ్యక్తం చేసారు. అంతేకా కుండా బిసలమా నేపల్లి జాతీయ రహ దారిలో బైఠాయించి తమకు న్యాయం చేయాలని రాస్తారోకో చేసారు. ౦ ఈ విష యంను తెలుసుకున్న తహసిల్దార్ సౌజన్యలక్ష్మి తో పాటు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. రోడ్డులో ప్రజలకు, వాహనాల రాకపో కలకు అంతరాయం కలిగించరాదని తెలుపగా తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే కూర్చొంటా మని ఆగ్రహించారు. మీకు నష్టపరిహారంను మీ ఖాతాల్లో జమ చేసామని మీకు తగిన న్యాయం చేస్తామని తాహిల్దార్ తెలపడంతో రాస్తారోకోను విరమించారు.

# నూర్ మహమ్మద్ కస్టడీపై నేడు విచారణ?

## – ఈయనతో సంబంధాలు ఉన్న వారంతా అజ్ఞాతంలోకి..

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ధర్మవరం వాసి కొత్వాల్ నూర్ మొహమ్మద్ అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన సంగతి తెలిసిందే. దీంతో నూర్ మొహమ్మద్ కున్న ఉగ్రవాద లింకులతో పాటు మరిన్ని వివరాలను రాబట్టేందుకు ధర్మవరం పట్టణ పోలీసులు కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా బుధవారం కదిరి జడ్జి విచారణకు స్వీకరించారు. గురువారం విచారణ జరిగే అవకాశం ఉన్నట్లు న్యాయవాదులు పేర్కొంటున్నారు. నూర్ మహమ్మద్ కు పాకిస్థాన్ లోని ఆరు నిషేధిత ఉగ్రవాద సంస్థలతో పాటు 30 కి పైగా పాకిస్తానీ గ్రూపులలో ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాద లింకుల ద్వారా నూరు మొహమ్మద్ కదలికలు అందులో ఎవరెవరితో సంబంధాలు కొనసాగిస్తున్నారు, వీరు చాటింగ్ ల ద్వారానే కార్యకలాపాలు సాగిస్తున్నారా లేదా రహస్య ప్రాంతాలలో కలుసుకొని దేశానికి హాని కలిగించలా కుయుక్తులు ఏమైనా పన్నారా అన్న కోణంలో కూడా విచారించనున్నారు. ఈ ఉగ్రవాద లింకులు మారిన పరిస్థితులను బట్టి వివిధ రాష్ట్రాల్లోని పట్టణ ప్రాంతాలను టార్గెట్ గా చేసుకొని తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. నూర్ మొహమ్మద్ కు నిషేధిత సంస్థల ప్రధాన గూడచారులతో సంబంధాలు ఉన్నట్లు పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించడంలో భాగంగా సాగుతున్న చాటింగ్ ఏ మేరకు సక్సెస్ అయింది ఇందులో ఎంతమంది ఆకర్షితులయ్యారు అనే కోణంలో విచారించేందుకు పోలీసు యంత్రాంగం సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. నూర్ మహమ్మ ద్దు కస్టడీ లోకి తీసుకొని విచారిస్తే అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశాలు ఉంటాయని పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి.



### అజ్ఞాతంలోకి నూర్ ప్రియురాలు సన్నిహితులు..

ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని నూర్ మహమ్మద్ ను అదుపులోకి తీసుకున్న రోజే ఆయనతో సంబంధాలు కొనసాగిస్తున్న వారంతా అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు తెలుస్తోంది. తాడిపత్రికి చెందిన మహమ్మద్ ప్రియురాలు, ఈయనతో చాటింగ్ ఫోన్ లింక్ లో ఉన్న పలువురు ఇల్లు విడిచి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈయనతో అత్యంత సన్నిహితంగా ఉండే పలువురిని పోలీసులు ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. వీరిని పట్టుకోవడానికి ఎన్ఐఏ తో పాటు సత్యసాయి జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి నిఘా వేసినట్లు విశ్వసనీయ సమాచారం. అరెస్ట్ అయిన నూర్ మహమ్మద్ కస్టడీలోకి తీసుకొని విచారిస్తే మరిన్ని ఉగ్రవాద లింకులు వారి యొక్క ప్రణాళికలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. అయితే కోర్టు అరెస్ట్ అయిన నూరు మహమ్మద్దు పోలీస్ కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా వేచి చూడాలి మరి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు..

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవద్దని, రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో యూరియా వ్యవసాయేతర అవసరాలకు వాడకుండా తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రైతులు సాగు చేసుకునే పంటలకు అవసరమైన యూరియా లభ్యత గురించి సమీక్షిస్తూ జిల్లాలో ఈరోజు వరకు 4700 టన్నుల యూరియా ఉందని, అందువలన రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియాను వ్యవసాయ సంబంధిత అవసరాలకు కాకుండా ఇతర పారిశ్రామిక అవసరాలకు మళ్లించినా, ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో శాఖ జెడి సుబ్బారావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీ కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారి ఉదయ్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి, మహేష్, లేబర్ శాఖ కమిషనర్ సూర్యనారాయణ, డిఎహెచ్ఓ శుభదాసు తదితర అధికారులు పాల్గొన్నారు.



# నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

## – పోట్లమర్రి గ్రామంలో డ్రగ్స్ నిల్వపై వైద్య అధికారుల తనిఖీ

బత్తలపల్లి మేజర్ న్యూస్ : పోట్లమర్రి గ్రామంలో ప్రజారోగ్యానికి సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం అనే శీర్షికతో బుధవారం 'సూర్య' దినపత్రికలో ప్రచురితమైన వార్తకు బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) స్పందించింది. వార్తపై స్పందనగా, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, సూపర్వైజర్స్ సిబ్బందితో కలిసి పోట్లమర్రి గ్రామ సచివాలయాన్ని సందర్శించి డ్రగ్స్ నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనం లేనందున వైద్య సిబ్బంది సచివాలయంలోని ఒక గదిలో డ్రగ్స్ స్టాక్‌ను నిల్వ చేసుకుంటున్నారని తెలిపారు. విధుల్లో భాగంగా అవసరమైన మందులను తీసుకువెళ్తున్న క్రమంలో, సాయంత్రం సమయం కావడంతో మిగిలిన డ్రగ్స్‌ను తాత్కాలికంగా సచివాలయంలోని మెట్ల కింద ఉంచినట్లు గుర్తించామన్నారు. మరుసటి రోజు వాటిని తిరిగి గదిలోకి మార్చారనిసిబ్బంది తెలియజేశారన్నారు.

ఈ తరహా సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని సచివాలయ వైద్య సిబ్బందికి డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఓపీ ద్వారా మందులను సద్వినియోగం చేసుకునేలా చూడాలని సిబ్బందికి సూచించామన్నారు. ఈ తనిఖీ ద్వారా ప్రజారోగ్యానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు

## – జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం పరిశీలించిన జిల్లా ఎస్పీ.జగదీష్



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించేందుకు స్థానిక జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ .జగదీష్. సందర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ. సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్, ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్య నారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, తదితరులు ఉన్నారు.

# హంద్రీనీవా కాలువ మరమ్మతుకు మోక్షమెప్పుడో

## – బిజెపి మండల అధ్యక్షుడు పలారం ఉమేష్



గుడిబండ, మేజర్ న్యూస్: : జమ్మల బండ నుండి మండలం కేంద్రం అయిన గుడిబండ మండలం ప్రభుత్వ కార్యాకలాపాలకు, పశువుల సంతకు, కూరగాయలు సంతకు, ఆసుపత్రికి, మనోరంజన కొరకు సినిమాలకు ఇలా ముఖ్య కారణం వల్ల ఈ రహదారి మార్గంలోప్రతి నిత్యం వందల కొద్దీ వాహనాలలో ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారన్నారు. . మార్గ మధ్యలో హంద్రీ నీవా కాలువ కొరకు త్రవ్వి రిపేరు చేయకుండా సంవత్సరాలు, సంవత్సరాలు గడిచి పోయినాయి అని కూటమి ప్రభుత్వ మండల బిజెపి అధ్యక్షుడు పలారం ఉమేష్ సమస్యపై గళమెత్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడ యాక్సిడెంట్ లు కాకుండా.. ఇప్పటికైనా రోడ్డు కు అడ్డంగా డేంజర్ బోర్డు పెట్టి పెద్ద అక్షర లతో ప్రక్కన దారిన పొమ్ము అని సూచనలు చేస్తే... ఇక్కడ ముఖ్యంగా రాత్రి పూట ఎదురుగా వస్తున్నా వాహనం లైట్ లకు దారి కనపడక రాబోయే ప్రమాదాలను అరికట్ట వచ్చు అని, ప్రభుత్వ అధికార యంత్రాంగానీకి నమస్కారం చేసి వేడుకుంటున్నానని ఆయన కోరారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116



# కదిరిలో ట్రాఫిక్ సమస్య తీరదా?

## - పెద్ద వాహనాలు మళ్లింపు చేపట్టినా కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం

## - పట్టణ పోలీసులు పర్యవేక్షణ లోపమే కారణమా !

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరదా అని.. పట్టణ వాసులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు ఎన్ని చర్యలు చేపట్టినా కూడా శూన్యంగా మారుతుంది. ప్రధానంగా పట్టణం లోని ఎక్బాల్ రోడ్డు, వల్లి సాబ్ రోడ్డు ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. ఎ క్బాల్ రోడ్, వలిసాబ్ రోడ్డు ట్రాఫిక్ లో ఇరుక్కుపోతే బయటకు రావాలంటే అరగంటకు పైగా సమయం పడుతోందని పట్టణవాసులు వాపోతున్నారు. ముఖ్యంగా పట్టణంలో తిరుగుతున్న పెద్ద ఆటోలే కారణం అంటూ అక్కడి వాసులు వాపోతున్నారు. ప్రతిరోజు ట్రాఫిక్ సమస్య నెలకొంటున్న కూడా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదంటూ.. వారు సక్రమంగా విధులు నిర్వహిస్తే.. ట్రాఫిక్ సమస్య ఉండదు అంటూ పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో ప్రధానంగా జిఎంఆర్ సర్కిల్, బస్టాండ్ కూడలి, రాయలసీమ సర్కిల్ ప్రాంతంలో పోలీసులు రోడ్లపై ఉంటారని.. ఆపై ఎక్కడా కనిపించా రంటూ పట్టణ వాసులు ఆరోపిస్తు న్నారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్య నెలకొనే వలి సాబ్ రోడ్, ఎక్బాల్ ప్రాంతంలో పోలీసులు కనిపించారంటూ వ్యాపారుల సైతం పెదవి విరుస్తున్నారు. ఆయా రోడ్లలోకి కార్లు, పెద్ద ఆటోలు రాకుండా చర్యలు చేపడితే ట్రాఫిక్ సమస్య సగం తీరుతుందని.. అలాగే ఎక్బాల్ రోడ్డు నందు సరుకు లోడింగ్, అన్లోడింగ్ పగలే చేపడుతుండడంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారిందని వాన దారులు ఆరోపిస్తు న్నారు. లోడింగ్ అన్లోడింగ్ను రాత్రి సమయాల్లో చేపట్టేలా పోలీసులు కృషి చేయాలని, కార్లు, పెద్ద ఆటోలు ఆ రెండు ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు చేపడితే కదిరిలో ట్రాఫిక్ సమస్య పూర్తిగా తీరుతుందని పట్టణవాసుల పేర్కొంటున్నారు. పోలీసులు చూసి, చూడనట్లు కాకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని వాహన దారులు కోరుతున్నారు.

# 12వ పిఆర్సి నియమించి 30% ఐఆర్ ప్రకటించాలి

## - ఆర్థిక బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలి

## -యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండ్.

రొళ్ల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వివిధ పాఠశాలలో బుధవారం నిర్వహించిన యుటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవాధ్యక్షులు భూతన్న లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వమని,మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లిస్తామని,పీఆర్సీ ని వెంటనే అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పటికి 14 నెలలు గడిచినా ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో ఉందని వారు విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 12 వ పి.ఆర్.సి ని నియమించి 30% ఐ ఆర్ అమలు చేయడంతో పాటు పెండింగ్ లో ఉన్న డిఎలు, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌరవాధ్యక్షులు భూతన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించుకోబోమని ఒకవైపు చెబుతూనే మరొక వైపు రకరకాల యాప్ లతో, వివిధ రకాల శిక్షణలు, ఫార్మేటివ్ అసెస్మెంట్ పుస్తకాలను ఉపాధ్యాయులే పూరించాలనడం ఇతరత్రా కార్యక్రమాలతో ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తోందన్నారు. ఉపాధ్యాయ బదిలీలు ముగిసినప్పటికీ రిలీవర్ లేక ఎక్కడి వాళ్లు అక్కడే ఆగిపోవడంతో ఉపాధ్యాయుల్లో నిరాశ,ఆందోళన నెలకొందన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకం తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చెయ్యాలనుకుంటే డియస్సీ ఉపాధ్యాయుల సంఖ్యను పెంచితే తప్ప సాధ్యం కాదన్నారు. ఈ సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం ఆ రకంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ చేసి పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరావాధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహాప్ప, మాలింగప్ప రొళ్ల మండల నాయకులు అనీల్, చెన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం కొనసాగుతున్న రైతుల ఆందోళన

## - జిల్లా కేంద్రంలో డీసీఎంఎస్ గేట్లు వేసి రైతులు బైటాయింపు

## - రోజుల తరబడి తిరుగుతున్నా... యూరియా సరఫరా చేయకపోవడంపై రైతులు ఆగ్రహం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** యూరియా కోసం జిల్లాలో రైతులు ఆందోళన కొనసాగుతోంది. రోజుల తరబడి.. పనులు వదులుకొని యూరియా కోసం డీసీఎంఎస్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్న లభించడం లేదు. ప్రవేట్ ఫర్టిలైజర్స్లో వద్ద అరకొరగా ఉన్న... అధిక ధరలకు ... ఇతర మందులు కొనాలని చెప్పడంతో ... అక్కడికి రైతులు వెళ్లడం లేదు. దీంతో డిసిఎంఎస్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నా తగిన యూరియా నిల్వలు లేక .. రైతులు ఏం చేయాలో దిక్కుతోచక ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీసీఎంఎస్ కార్యాలయం కు యూరియా కోసం సమీప మండలాల రైతులు తరలి వచ్చారు. అయితే కార్యాలయంలో స్టాక్ లేదని.. బోర్డు వేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేసి ... కార్యాలయ తలుపులు.. ప్రధాన గేట్లు వేసి బైఠాయించి నిరసన తెలియజేశారు. రైతులు మాట్లాడుతూ నాలుగైదు రోజులుగా యూరియా కోసం తిరుగుతున్నామని,యూరియా రోజు స్టాక్ అయిపోయిందని.. చెబుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం అక్కడికి అనంతపురం రూరల్ ఏవో వెంకట్ కుమార్ చేరుకొని రైతులతో మాట్లాడారు. బుక్కరాయ సముద్రం, రాప్తాడు, కూడేరు, గార్లదిన్నె మండలాల్లోనే యూరియా అందుబాటులో ఉందని, రైతులు అక్కడ ఏవో కార్యాలయాలను సంప్రదించి... యూరియా ప్యాకెట్లు తీసుకోవాలని సూచించారు. అనంతపురం రూరల్ మండలంలోని



రైతులకు నారాయణపురం, కాట్నే కాలువ గ్రామ రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉందని మాట్లాడారు. జిల్లా డిసిఎంఎస్ కార్యాలయంలో యూరియా కోసం టోకెన్లు తీసుకున్న రైతులకు ఈరోజే స్టాక్ వస్తుందని , రెండు గంటలపాటు పడుతుందని , టోకెన్లు పొందిన రైతులందరికీ యూరియా అందజేయడం జరుగుతుందని చెప్పగా, రైతులందరూ అక్కడే ఉన్నారు. అయితే మధ్యాహ్నం మూడు గంటలైనా యూరియా డిసిఎంఎస్ కు రాకపోవడంతో రైతులు బుధవారం కూడా నిరాశతో వెను తిరిగారు. గురువారం జిల్లా కేంద్రంలోని డిఎస్సి ఎం ఎస్ కార్యాలయం కు యూరియా స్టాక్ వచ్చే అవకాశం ఉందని, టోకెన్లు పొందిన రైతులందరికీ యూరియా ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఏవో వెంకట కుమార్ తెలిపారు.

# చెరువు ఆయకట్టు అధ్యక్షులతో ఇరిగేషన్ ఏఈ సమీక్ష

అమరాపురం మేజర్ న్యూస్: మండలంలోని చెరువు సాగునీటి సంఘం పరిధిలో భూగర్భ జలాన్ని పెంచడానికి కృషి చేయాలని అమరాపురం ఎంపీడీవో రామారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు 14 సాగునీటి సంఘాల అధ్యక్షులతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు, ఏఈ భార్గవ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మండలంలోని ఇరిగేషన్ పరిధిలోని చెరువుల అభివృద్ధితోపాటు చెరువుల క్రింద అదనంగా ఉన్న చిన్న కుంటలు చెరువులు కూడా రెవిన్యూ గ్రామాల పరిధిలో ఆయా సాగునీటి సంఘాల పరిధిలోకి వస్తాయని వీటి అభివృద్ధి పైన కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జలమట్టాన్ని పెంచడానికి తీసుకువచ్చిన చర్యలు మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత సాగునీటి సంఘాల అధ్యక్షులు నివేదిక రూపంలో సమర్పిస్తే దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. జాతీయ ఉపాధి



హామీ పథకం పరిధిలో రైతు పొలాల్లో ఉన్న చిన్న చిన్న కుంటల అభివృద్ధి పరచడానికి గుర్తించి మరమ్మత్తు చేపట్టాలని ఏపీవో శివన్న కోరారు. అదేవిధంగా చెక్ డ్యాములు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. చెరువు సంఘాల అధ్యక్షులు నరసింహామూర్తి, గురసిద్ధప్ప, తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని విస్తరింపజేస్తున్న అహుడా

## - చైర్మన్ టి సి వరుణ్ ఆధ్వర్యంలో వడివడిగా అడుగులు

## - కందుకూరు ఎంఐజి లేఅవుట్ ఎన్టీఆర్ టౌన్షిప్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి భూమిపూజ

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అభివృద్ధిని విస్తరింపజేసేందుకు చైర్మన్ టిసి వరుణ్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పనులకు అంకురార్పణ చేశారు. అందులో భాగంగా బుధవారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు సమీపంలోని 80 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఎంఐజి లేఅవుట్ ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ కు స్థానిక రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి అహుడ చైర్మన్ టీసీ వరుణ్ కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ టి సి వరుణ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షను నెరవేర్చే దిశగా పయనిస్తోందన్నారు. మధ్యతరగతి ఎగువ మధ్య తరగతి ప్రజల అభిలాషకు అనుగుణంగా 80 ఎకరాల సువిశాలమైన



విస్తీర్ణంలో అధునాతన సదుపాయాలు సకల వసతులతో ఈ ఎం ఐ జి లేఔట్ ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ఏర్పాటు కాబోతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర పురపాలక శాఖ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అందిస్తున్న సహకారంతో అహుడా సుస్థిర అభివృద్ధికి ఆస్కారం ఏర్పడిందని చైర్మన్ టిసి వరుణ్ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో అహుడ ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, ఈఈ దుష్యంత, రాప్తాడు నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే పవన్ కుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, అహుడ అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చేయండి

### సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి కేశవరెడ్డి




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిత్యము మిలిటెంట్ పోరాటాలు చేస్తున్న శ్రమజీవుల భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహసభలు ఒంగోలు కేంద్రములో ఈ నెల 20వ తేది నుండి 25వ తేదీ వరకు ఘనంగా జరుగుతున్నాయని, ఈ మహా సభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆయన ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ దున్నేవానికి భూమి హక్కులు కల్పించాలని, పేదలకు సమాన హక్కులు కల్పించాలని, శివాయజమ భూములు పేదలకు పంచాలని, మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. ఉద్యమాల పోరుబాటలో అనేక మంది అమరులయ్యారని వారు త్యాగాలను స్మరించుకోవాలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర మహ సభలలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రైతాంగ సంక్షేమం, కరువు, జిల్లాలో నీటి ప్రాజెక్టులకు నిధులు, చెరువులకు నీరు, రైతుల పండించిన పంటలకు మద్దతు ధర, పంటల భీమా, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, పక్కాగృహలు తదితర అనేక అంశాలను మహసభల దృష్టికీ తీసుకెళ్తామని తెలిపారు. అక్కడ తీర్మాణలలో పాలుపంచుకోని ఉద్యమ కార్యాచరణాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు శ్రమజీవులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, వామపక్ష సానుభూతిపరులు, తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి జె మల్లికార్జున, పార్టీ జిల్లా సమితి సభ్యులు చెన్నరాయుడు, పెరుగు సంగప్ప, సుల్తాన్, మల్లారాయుడు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ పథకాల అమలులో

# కూటమి ప్రభుత్వం విఫలం

### సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** భారత దేశంలో జాతీయ ఎన్నికల కమిషన్ పై ప్రజలలో విశ్వాసం సన్నగిల్లిందని, ఎన్నికల కమిషన్ బిజెపికి తొత్తుగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాశ్యం చేస్తుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు ఆరోపించారు. బుధవారం పట్టణం లోని పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఓంకార్ సహాయ కార్యదర్శి బుడెన్ మండల సహాయ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తో కలిసి సిపిఐ 28వ మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23 నుండి 25 దాకా ఒంగోలు నగరంలో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులు లకు పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను అస్తగతం చేసుకొని, రాజ్యాంగ, ప్రజాస్వామ్యం, లౌకిక పునాదులను ధ్వంసం చేస్తున్నది అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని వారు ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి విచ్చలవిడిగా పెరిగిందని, మహిళలపై దాడులు అరికట్టడంలో విఫలమైందని వారు అన్నారు. మూడు రోజులపాటు జరుగుతున్న సిపిఐ రాష్ట్ర మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పైన చర్చించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మానాలు ఆమోదిస్తామన్నారు. ఈ నెల 23న జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# దివ్యాంగుల పింఛన్లు హంపట్

### అర్హులకు చేదు అనుభవం

### మండలంలో లబోదిబోమంటున్న దివ్యాంగులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్నట్టు ఆత్మకూరు మండలంలో వికలాంగుల పరిస్థితి తారస్థాయికి చేరుకుంది. వివరాల్లోకెళ్తే ఆత్మకూరు మండలంలో దాదాపు దాదాపు 400 పై చిలుకు పింఛన్లు ఉండగా, అందరూ దాదాపు 291 పర్యవేక్షణ లోకి వికలాంగులకు పంపి, అనర్హులుగా ప్రకటించడం, వికలాంగుల పాలిట శాపమైందని, ఆత్మకూరు ప్రగతి వికలాంగుల మండల సమాఖ్య అధ్యక్షుడు ఎగ్గి డి గంగన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన, ఎన్ని రాజ్యాధికారాలు మారిన, వికలాంగుల బ్రతుకుల రాతల మాత్రం మారలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనరసింహులకు అర్హత కోల్పోయిన వికలాంగుల గూర్చి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల ప్రగతి సమైక్యా వికలాంగుల మండల వికలాంగుల ప్రగతి సమైక్య నాయకులు రాజశేఖర్, మున్నూరు స్వామి, దాదాపు 100 మంది దాకా వికలాంగులు పాల్గొన్నారు. సందర్భంగా ఎంపీడీవో లక్ష్మి నరసింహులు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి వికలాంగులకి పర్యవేక్షించే వైద్య నిపుణుల పరిశీలనలో తప్పక, న్యాయం చేస్తామని, ప్రస్తుతం వచ్చిన జాబితా ప్రకారం కాకుండా, ఈ దపా వైద్యుల పర్యవేక్షణలో అర్హత పొందే ప్రతి ఒక్కరికి, పింఛన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని, అర్హత కోల్పోయిన ప్రతి ఒక్క వికలంగా అభ్యర్థి పింఛన్ రి వెరిఫికేషన్ కోసం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలని, లేదా మండల వికలాంగ సమైక్యా నాయకులకు తమ దరఖాస్తులు అందజేయాలని ఆయన వికలాంగుల సంఘం నేతలకు సూచించారు.

## పొలంలోకి వెళ్లడానికి దారి చూపండి మహాప్రభో

### ఏఐబిడబ్ల్యూఏ మనవల ఆంజనేయులు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** దళితులు సాగు చేస్తున్న భూమీలోకి వెళ్లడానికి, దారి చూపండి మహా ప్రభో అంటూ ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాల గంగాధర్ లబ్ధిదారుని తోపాటు, అఖిలభారత బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మనవల ఆంజనేయులు ఆత్మకూరు మండలం తహసిల్దార్ లక్ష్మీనాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని దళిత కులానికి మాల గంగాధర్ కు చెందిన పొలానికి ఇరుపక్కల కులాలవారు దారి ఇవ్వకపోవడంతో, తమరైన దారి చూపాలని, ఆత్మకూరు మండల రెవెన్యూ అధికారి లక్ష్మీ నాయక్ కు అఖిల భారత దళిత బహుజనుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ఆంజనేయులు వినతి పత్రం సమర్పించారు. ఇందుకు మండల ఎమ్మార్వో లక్ష్మీ నాయక్ స్పందిస్తూ, శనివారంలోగా పొలంలోకి వెళ్లడానికి దారి చూపేందుకు చర్యలు తీసుకుంటామని సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా దళిత బహుజనుల సంక్షేమ సంఘం నాయకులు, ఆత్మకూరు మండలం దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

### అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కాపు దంపతులు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షురాలు కాపు భారతి మారెమ్మ జాతరలో బుధవారం పాల్గొన్నారు. అనంతరం కాపు దంపతులు దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు కాపు రామచంద్రారెడ్డి స్వగ్రామమైన నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మారమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కాపు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మా స్వగ్రామంలో ఎన్నో సంవత్సరాల నుండి అమ్మవారి జాతర ఘనంగా గ్రామ ప్రజలు నిర్వహిస్తున్నారని, మా కుటుంబం ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర కార్యక్రమంలో పాల్గొంటున్నామన్నారు. మా స్వగ్రామంలో మా గ్రామ ప్రజలతో కలిసి పార్టీలకు మతాలకు అతీతంగా అమ్మవారి కార్యక్రమం గ్రామ ప్రజలతో కలిసి చేయడంతో నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన మహిళలు

### మహిళలతో కలిసి బస్సు ప్రయాణం చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని గొంచిరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆర్టీసీ బస్సు ఎక్కి ప్రయాణిస్తున్న మహిళలతో ఉచిత ప్రయాణం పట్ల మహిళలతో అడిగి తెలుసుకున్నారు. ప్రయాణిస్తున్న మహిళలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని , రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మా మహిళలకు ఉచిత ప్రయాణం ఏర్పాటుచేసిన కూటమి ప్రభుత్వానికి ప్రయాణిస్తున్న మహిళలు సంతోషాన్ని వ్యక్త పరిచారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం ఎంతోమంది మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి, స్త్రీ శక్తి పథకాన్ని అమలపరచమన్నారు. రాబోయే రోజుల్లో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రయాణికులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మహిళలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ సర్వేలో జోక్యం చేసుకోని న్యాయం చేయాలి

### కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి సోమన్నకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేసీ హరి వినతి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పరిసర ప్రాంత రైతుల భూముల ద్వారా ప్రతిపాదిత కొత్త రైల్వే లైన్ సర్వేలో జోక్యం చేసుకోవాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి సోమన్నకు ఢిల్లీలోని రైల్వే కార్యాలయంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కేసి హరి, సర్పంచ్ శ్రీరాములు, మరియు ఓబులేసులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. గుంతకల్లు, కొట్టాల, ధోనిముక్కల, తిమ్మాపురం, కొనకొండ్ల, నక్కన దొడ్డి రైతుల వ్యవసాయ భూముల గుండా వెళ్లడానికి అనుగుణంగా ఉన్న ఈ ప్రతిపాదిత కొత్త రైల్వే లైన్ వెళ్లడంతో చాలామంది రైతులు భూమి కోల్పోయి నిరాశ్రయులు అవతారన్నారు. రైల్వే శాఖ వారు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా భూమి సర్వే నిర్వహించారని వారు తెలిపారు. కావున కొత్తగా ప్రతిపాదింపబడిన రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే రైల్వే ట్రాక్ చుట్టూ ముట్టబడిన ద్వీపంగా గుంతకల్ పట్టణం మారుతుందన్నారు. గుంతకల్లు పట్టణములో కి ప్రవేశించాలన్న, నిష్క్రమించాలన్న అండర్ పాసులు, రైల్వే క్రాసింగ్ గేట్ల ద్వారా మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని, మూడు వైపులా రైల్వే లైన్ అడ్డంకుల కారణంగా గుంతకల్లు పట్టణాభివృద్ధికి అడ్డంకి గా మారుతుంది అన్నారు. కావున రైల్వే శాఖ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించేటట్లుగా రైల్వే అధికారులకు ఆదేశించాలని వారు వినతి పత్రములో కోరారు.



## కంబదూరు ఎన్జీవో ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు ఎన్ జీ ఓ భవన్ లో ట్రెజరీ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కంబదూరు ఎన్జీవో నాయకులు చల్లా కిషోర్ చౌదరి అధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఏవో తిప్పయ్య, ఐసీ డి ఎస్ శ్రీనివాసులు, పిహెచ్ సి దాదా అజిత్, శరత్, వన్నూరస్వామి, మోహన్ నాయక్ తదితరులు పాల్గొని కోరారు.

## కళ్యాణదుర్గం ఎన్జీవో నూతన భవన ప్రారంభోత్సవం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** నేడు కళ్యాణదుర్గం ఎన్జీవో నూతన భవనం ప్రారంభోత్సవంను కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంకు ఆంధ్రప్రదేశ్ ఎన్జీజీఓ అధ్యక్షులు అనపర్తి, విద్యాసాగర్, రాష్ట్ర కార్యదర్శి రమణ హాజరు అవుతున్నందున రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్, మరియు అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్, అలాగే కళ్యాణదుర్గం ప్రెసిడెంట్ చెన్నారెడ్డి, రాయదుర్గం ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, కంబదూరు మండల ప్రెసిడెంట్ చల్లా కిషోర్, చౌదరి వారి కార్యదర్శులు కలసి తాలూకాలో ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ నెల 21వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం...

### రైతులకు పడని 8నెలల బిల్లులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** 2024 - 2025వ ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అనంతపురం జిల్లా, కంబదూరు మండల వ్యాప్తంగా జామ, పనస, దానిమ్మ,అల్లనేరేడు వంటి పండ్ల తోటలను సాగు చేశారు. అయితే గత 8 నెలలుగా వాటి సంరక్షణ కోసం ఇంతవరకు బిల్లులు జమ కాలేదని బాధిత పండ్ల తోటల రైతులు ఆవేదన వెలిబుచ్చారు. ఎవరికి చెప్పుకున్నా, మొత్తుకున్నా స్పందించే అధికారులు లేరని రైతులు ఆరోపణలను గుప్పిస్తున్నారు. అదిగో మేత ఇదిగో నీళ్లు వచ్చా అన్నట్టుగా ఈ వారం జమ అవుతాయి అంటూ అధికారులు చెబుతున్నారే కానీ, డబ్బులు పడలేదని రైతులు అంటున్నారు. అదేవిధంగా గోకులం షెడ్లకు సంబంధించిన బిల్లులు, శ్రామికుల బిల్లులు పడలేదని అంటున్నారు. కావున సంభందిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బకాయి పడిన బిల్లులను మంజూరు చేసి, ఆదుకోవాలని ఉద్యానవన రైతులు కోరుతున్నారు. అంతేకాకుండా 2025-2026వ ఆర్థిక సంవత్సరంలో పండ్ల తోటల పెంపకంలో భాగంగా మొక్కలను త్వరలో పంపిణీ చేస్తే, వర్షాకాలంలో మొక్కలను పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని, ఆ దిశగా అధికారులు ప్రణాళిక చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విష జ్వరాలు ప్రబలకుండా దోమల ఉధృతి నియంత్రించాలి

### వైద్యాధికారి డాక్టర్ తేజస్వి

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** దోమల ఉధృతి పెరిగితే డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడు వాపు లాంటి విష జ్వరాలు ప్రభలతాయని, తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దూరం అవుతాయని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. బుధవారం వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ తేజస్వి ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించారు. దోమ కాటు వలన వచ్చే జ్వరాలు, వాటి నివారణ మార్గాల పట్ల గ్రామ ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ తేజస్వి తెలిపారు. దోమలలో ఎన్నో రకాలు ఉన్నాయని, వాటి ద్వారా పలు రకాల విష జ్వరాలు ప్రభలతాయని గుర్తు చేశారు. నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టి తమ సంతానం అభివృద్ధి చేసుకుంటారని గుర్తు చేశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని దిశా నిర్దేశం చేశారు. దోమలు పుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, దీంతో దోమ కుట్టకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, తొట్టెలు, డ్రమ్ములు, బకెట్ ఇతరత్రా నీటి నిల్వలు ఉన్న




పాత్రల్లో వారానికి మించి నీటిని నిల్వ ఉంచరాదని గుర్తు చేశారు. దోమల పెరుగుదల నియంత్రణకు తమ వంతు కృషి చేస్తామని వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు నాగా శంకర్, సుశీలమ్మ, ఫార్మసిస్ట్ రామచంద్రనాయక్, ఎల్టి లలిత, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్ కుమార్, లక్ష్మి, రాజేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి భారతి, ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

**గూల్యపాళ్యం :** వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూళ్లపాలెంలో వైద్యాధికారి డాక్టర్ తేజస్వి ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్ కుమార్, భ్రమరాంబ, జయమ్మ, ఎం ఎల్ హెచ్ పి అనురాధ, ఆశాలు నాగరత్నమ్మ, లీలావతి ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో దోమల నియంత్రణ అవగాహన ర్యాలీ నిర్వహించి, పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.





## అవసరమైన మేరకే పంటలకు ఎరువులను వాడాలి

### ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** అవసరమైన మేరకే పంటలకు ఎరువులను ఉపయోగించాలని, అధికంగా వాడరాదని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, అక్కడ ఈపాస్ మిషన్ పనితీరుని, ఎరువుల పంపిణీ ఎలా జరుగుతోందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎరువులను పరిశీలించి ఏ రకమైన ఎరువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు. తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారు, ఏఏ పంటలను సాగు చేశారు అని అడిగారు. రైతులు మాట్లాడుతూ డీసీఎంఎస్ లో తక్కువ ధరకి సబ్సిడీతో ఎరువులను అందిస్తున్నారని, బయట ఎక్కువ ధర తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని, తగినంత మేరకే ఎరువులను పంటలకు వేయాలన్నారు. అవసరమైనంత మేరకే రైతులు ఎరువులను తీసుకెళ్లాలన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం కింద వ్యవసాయం చేస్తే ఎరువుల అవసరం ఉండదని తెలిపారు. ఈ సీజన్లో ప్రకృతి వ్యవసాయం సాగుపై దృష్టి పెట్టాలని, ప్రకృతి వ్యవసాయం సాగుని పలు దఫాలుగా మరింత ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ లో ఎంతమంది రైతుల యూరియా కావాలని అడిగారు, ఏ రకమైన ఎరువులను అందిస్తున్నారు, తదితర వివరాలను అధికా రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ ఎరువులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఎడిఏ యల్లప్ప, డీసీఎంఎస్ సేల్స్ అధికారి విజయ్, ఏఓ శ్రావణ్ కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సరిపడే యూరియా పంపిణీ చేస్తాం - వ్యవసాయ అధికారి జగదీష్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని బ్రహ్మసముద్రం మరియు బెనకల్లు గ్రామాలలో గల రైతు సేవ కేంద్రాలలో యూరియా పంపిణీ కార్యక్రమాలను కనేకల్ మండల తహసిల్దారు బ్రహ్మయ్య, మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు బుధవారం పరిశీలించారు. రైతు సేవా కేంద్రానికి వచ్చిన యూరియా నిలువలను మరియు పంపిణీ చేస్తున్నటువంటి విధానాన్ని గురించి రైతు సేవా కేంద్రం సిబ్బందితో చర్చించారు. రైతులందరికీ యూరియాను సక్రమంగా పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే రైతులందరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ యూరియా అవసరమైన ప్రతి రైతుకు అందేలా చూస్తామని మండల వ్యవసాయ అధికారి మరియు తహసిల్దార్ రైతులకు తెలిపారు.

## వర్షాలకు పాడైన వేరుశనగ

### పంటను పరిశీలించిన అధికారులు



**కనేకల్లు, మేనేజర్ న్యూస్ :** గత వారం రోజుల నుండి కురుస్తున్న ఏడుతెరుపు లేని వర్షాలకు కనేకల్ మండల పరిధిలోని గరుడచేడు బిదురుకుంతం. మీన హళ్లి గ్రామాల్లోని వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతినింది పాడైన పంట పొలాలను క్షేత్రస్థాయిలో బుధవారం ఏడిఏ రాయదుర్గం పద్మజ మరియు కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణ్ దుర్గం శాస్త్రవేత్తలు శిరీష, యుగంధర్ హరిణి గరుడ చేడు. మీండ్లపల్లి మరియు బిదురుకొంతం గ్రామాలలో దెబ్బతిన్నటువంటి వేరుశనగ పంటను పరిశీలించారు. పూర్తి పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని తెలిపారు. అదేవిధంగా పాక్షికంగా దెబ్బతిన్నటువంటి వేరుశనగ పంట పొలాలు రైతులు 19-19-19 వాటర్ సాలబుల్ ఫర్టిలైజర్ మరియు మైక్రో న్యూట్రింక్స్ ను పిచికారి చేసుకున్నట్లయితే పంటల్లో అధిక వర్షాల వల్ల మొక్కల్లో జరిగే నష్టాన్ని కొంతవరకు తగ్గించుకొనడానికి అవకాశం ఉంటుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జగదీష్ మరియు రైతుకి సేవా కేంద్రం సిబ్బంది అశోక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోండి - పాలకమండలి సభ్యులు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం యాడికి గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం పంచాయతీ పాలకమండలి సభ్యులు ఈఓఆర్డి శశికళకు వినతిపత్రం అందజేశారు. గత 3 నెలలుగా పనులు చేయక పోయిన ఎం బుక్ లు లేక పోయిన ట్రెజరీ నుండి డబ్బులు డ్రా చేయడం జరిగిందనీ, పలు పార్టీ నాయకులు పిర్యాదులు ఇచ్చినప్పటికి పట్టించుకోవడం లేదనీ, పలు దినపత్రికలలో పంచాయతీ నిధుల గోల్మాల్ గురించి కథనాలు వ్రాసినప్పటికీ చర్యలు శూన్యమని, ట్రెజరీ ద్వారా విడుదలైన పంచాయతీ నిధులు ఎవరి బ్యాంకు ఖాతాలో పడ్డాయో, ఇవన్నీ పంచాయతీ పాలకవర్గమైన వార్డు సభ్యులకు వివరించి చెప్పాలని కోరారు. యాడికి మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో బిల్లులు, తీర్మాణాలు చేసి ముందు పాలకమండలి అయినా ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మెజారిటీ సభ్యుల ఒప్పందం మేరకే బిల్లులు కానీ తీర్మాణాలు కానీ చేయవలసిందిగా వారు కోరారు. ప్రజా సమస్యల అవసరనుసారం ఏమైనా అత్యవసర నీటి సమస్యలు, మోటార్ రిపేర్, డ్రైనేజీ పనులు శానిటేషన్ ఇతరాత్ర పనులకు పాలకమండలి ఎటువంటి ఇబ్బందులు కలగనీయకుండా ప్రజా సమస్యలను తీర్చడానికి సహకరిస్తామన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి నకు కూడా తెలియపరచాలని వారు కోరారు. గత 3 నెలలు గా ట్రెజరీ ద్వారా పంచాయతీ నిధులు డ్రా చేసిన వారిని నిర్ధారించి వారి పై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

## అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని ప్రతీ విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

### డివిఈవో వెంకటరమణ పిలుపు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఆదర్శప్రాయుడు మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని ప్రతివిద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని అనంతపురం జిల్లా డిస్టిక్ ఒకేషనల్ విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ప్రిన్సిపల్ మమతాతో కలిసి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతివిద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలని విద్యార్థి స్థాయిని నిర్ధారించే ఇంటర్మీడియట్లో బాగా కష్టపడి చదివి గొప్ప వ్యక్తులు కావాలన్నారు. అత్యంత వెనుకబడిన కుందుర్పి మండలంలో ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి మంచి మార్కులతో అటు కళాశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఇంటర్మీడియట్ లో ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులను విద్యార్థులకు తెలియజేశారు. కష్టపడి చదివే విద్యార్థులకు పేదరికం అడ్డుకాదన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వం మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నార అని విద్యార్థులను అడిగి తెలుసుకున్న డివిఈవో పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మమత, కళాశాల సిబ్బంది ఉమామహేశ్వర్, నాగరాజు, మారుతి, వసికెరప్ప, రాదా, మౌనిక, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు అభినందనలు తెలిపిన టిడిపి నాయకుడు సందా రాఘవ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్లో ఈ నెల 14వ తేదీ జిల్లా కరాటే బుడో అకాడమీ విద్యార్థులు పుట్టపర్తి పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో కరాటే విద్యార్థులు మంచి ప్రతిభను ఘనపరిచారు. ప్రతిభ ఘనపరిచిన వారిలో గందోడి నాని ద్వితీయ స్థానాన్ని సాధించి, గుంటూరు స్టేట్ సెలక్షన్స్ లో జరిగిన నాగార్జున యూనివర్సిటీ సెలక్షన్ లో ఎంపికై వైయస్సార్ కడప స్పోర్ట్స్ స్కూల్లో ఫ్రీ సీట్ సాధించిన విద్యార్థిని ప్రతిభను టిడిపి నాయకుడు సందా రాఘవ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీన గందోడు నాని ప్రవేశం పొందనుందని తెలిపారు. తదుపరి సందా రాఘవ అభినందిస్తూ మెడల్స్ సాధించడం పట్ల ఉన్నత స్థాయికి ఎదగడం పట్ల మనస్ఫూర్తిగా వారు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఇనాయత్ భాష, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల ట్యాంపరింగ్ మోది గద్దె దిగాలి

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వంకు... పరిపాలించే అర్హత లేదు

### కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ రాంభూపాల్




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఓట్ల ట్యాంపరింగ్ చేసే నరేంద్ర మోడీ గద్దె దిగాలని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ప్రజల ఓటర్లను ట్యాంపరింగ్ ద్వారా నాశనము చేసే వ్యవస్థ సృష్టించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పరిపాలించే అర్హత లేదని కళ్యాణ్ దుర్గం కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రాంభూపాల్ పేర్కొన్నారు. ఓట్ల దొంగలపై న్యాయపోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి మద్దతుగా ఓట్ల దొంగ మోడీ గద్దె దిగాలి అన్న నినాదంతో కళ్యాణదుర్గం పట్టణంలోని టి సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాంభూపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి, తిమ్మప్ప ల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాల మూలంగా ఒక్క బీహార్ రాష్ట్రంలోనే 65 లక్షల ఓటర్లను తొలగించారని మనుషులు బ్రతికున్న చనిపోయిన జాబితాలో చేర్చి ఓటర్లను తొలగించారన్నారు. బిజెపి సానుభూతి పరుల ఓట్లను లక్షల్లో చేర్చారని రాహుల్ గాంధీ నిరూపించాన్నారు. రాహుల్ గాంధీ ఓటర్లు డిజిటల్ లిస్ట్ అడిగితే ఇంతవరకు ఇవ్వలేదని ఎలక్షన్ కమిషన్ చేస్తున్న మోసాలను ఎండగడుతున్న రాహుల్ గాంధీకి దేశ ప్రజలు సాహెూ అంటున్నారన్నారు. బిజెపి ఇలాంటి దుర్మార్గమైన ఓటర్ల జాబితాను ఏర్పరిచి దొంగ ఓట్లను జాబితాలో చేర్చి అధికారంలోకి రావాలని చూస్తుందని జరిగిన ఎన్నికలలో కూడా ఇలాంటి వ్యవహారాన్ని కొనసాగించారని దేశవ్యాప్త కాంగ్రెస్ ఆందోళనలో భాగంగా ఈరోజు పట్టణంలో ఓటర్లు దొంగ గద్దె దిగు అనే నినాదంతో ప్రజలకు చైతన్యం తేవాలన్నదే మా ధ్వేయమని ఈ సందర్భంగా తెలియజేశారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఉపరాష్ట్రపతి ఎన్నికలలో బిజెపికి మద్దతు తెలపడం దుర్మార్గమని ఎలక్షన్లలో అవకతవకలు జరిగాయి అని చెప్పే ధైర్యం కూడా జగన్మోహన్ రెడ్డికి లేదని ఇది కేవలం వ్యక్తిగత బలహీన కేసులు కోసమేనని రాష్ట్ర ప్రజలు దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, కరీం సాబ్, వెంకటరమణ, మర్రిస్వామి, తమ్మన్న, శివకుమార్, యల్లప్ప, రవి, పరమేశ్వరప్ప, మల్లికార్జున, నాగభూషణ, మారెన్న, కృష్ణమూర్తి, హరి, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.





## జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని చెన్నంపల్లి మరియు పాళ్లూరు గ్రామాల పరిధిలో నవోదయ విద్యాలయం కోసం భూమిని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం 30 ఎకరాల వరకు భూమి కావాల్సి ఉండగా, కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం పరిధిలో ఉన్న సర్వే నంబర్ 169/170లో ఉన్న 30.75 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయం కోసం అవసరమైన ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా సందర్శించి ఆర్డీఓ, తహసీల్దార్, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కంబదూరు మండలంలోని పాళ్లూరు రెవెన్యూ గ్రామం పరిధిలోని గొల్లపల్లి, చెర్లోపల్లి గ్రామాల మధ్యలో సర్వే నంబర్ 242లో ఉన్న 158 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గురువారం మరోసారి భూమిని పరిశీలించాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని ఎకరాల భూమి అందుబాటులో ఉంది, తదితర వివరాలను మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ భూగర్భజలాలు ఎంత లోతులో పడుతుంది, ఇతర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, డిఐ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ బాలకిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణ పై భాగస్వామ్యంతో ఉద్యమించాలి

### - ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండె ంట్ తీపేంద్ర నాయక్




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకై ప్రజలందరూ ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణ పురవీధులలో ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ ఈ ర్యాలీ ప్రజల అవగాహన కొరకు కల్పించడం జరిగిందని వారుమాట్లాడుతూ అనాఫిలస్ అనే ఆడదోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుంది అని సర్ రోనాల్డ్ రాస్ గుర్తించిన రోజును వరల్డ్ మస్కుటో డేగ పాటించడం జరుగుతున్నదని తెలిపారు. వారం పైబడిన నీటి నిల్వలు తొలగించాలని దోమల పెరుగుదలను నివారించాలని తెలిపారు. దోమతెరలు ఉపయోగించాలని, ఇండ్లలో దోమల మందు పిచికారి చేయించాలని, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించాలని వారు తెలిపారు. జాగ్రత్తలు వహించడంతోనే దోమల నుండి మనము కాపాడుకుంటామని తెలిపారు. దోమల వలన మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. అనంతరం వైద్యులకు, ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలు ప్రతిరోజు దోమల వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలకపాత్ర వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హరి శ్రీనివాసులు సురేష్ నాయక్, సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ జయరాం నాయక్, ఏవో ఉదయ భాస్కర్,ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ లైసెన్స్ దారులు ఆరు సులభ పద్ధతిలో రుసుము చెల్లించాలి

### అనంతపురం ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం ప్రోహిబిషన్ పరిధిలోగల బార్ల లైసెన్సుదారులు ఆరు సులభ వాయిదాలలో రుసుమును చెల్లించాలని అనంతపురం ప్రోహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ధర్మవరం ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లో నూతన బార్లకు సంబంధించిన విషయాలను పాత బార్ల లైసెన్స్ దారులకు, ఏ ఫోర్ షాప్ లైసెన్స్ దారులకు, కొత్తగా బార్లకు వేయదలచిన అభిలాష పరులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బార్ల లైసెన్స్ కొరకు పలు విషయాలను, వాటికి సంబంధించిన రుసుము వివరాలను తెలియజేశారు. ఇంతకు మునుపు బ్రీడింగ్ పద్ధతిలో ఉండేదని, కానీ నేడు ప్రభుత్వ ఆదేశాల మేరకు లాటరీ పద్ధతిలో రావడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అదనంగా మూడు గంటలు అనగా 10 గంటల నుండి 12 గంటల వరకు అధిక సమయం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ధర్మవరమునకు సంబంధించి మూడు బార్లకు మున్సిపాలిటీకి మూడు కిలో మీటర్ల లోపు పెట్టుకొని అవకాశం రావడం జరిగిందని తెలిపారు. ప్రతి బార్ అప్లికేషన్ కు రూ.5,10,000లు, ఒక సంవత్సరముకు గాను 55 లక్షలు గా ఫీజు చెల్లించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ లోపల దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ప్రోహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ నరసింహులు, ధర్మవరం సిఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించండి : ఎంపీపీ



అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 20 : మండలంలో వికలాంగుల పింఛన్లు దాదాపు 182 రద్దు అయినట్లు సమాచారం ఈ సమస్యపై స్పందించిన వైకాపా నాయకుడు, స్థానిక ఎంపీపీ ఈరన్న స్పందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించి న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో వికలాంగుల పింఛన్లు మంజూరై వాటికి 2011లో మరియు 2014లో కూడా చంద్రబాబు ప్రభుత్వంలో పింఛన్లు పొందారని, అదేవిధంగా 2019 జగన్ ప్రభుత్వంలో కూడా పింఛన్లను ఇదే వికలాంగులు సదరం సర్టిఫికెట్ల ద్వారా పింఛన్లు పొందినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రీ వెరిఫికేషన్ పేరిట సదరం క్యాంపులో నిర్వహించడంతో ఇందులో గతంలో కన్నా తక్కువ వైకల్యం కలిగినట్లు సర్టిఫికెట్లు జారి కావడంతో అర్హత కలిగిన వికలాంగులతో పాటు బెడ్ రెస్ట్ కలిగినటువంటి వారు, కిడ్నీ, తలసేమియా వంటి వారు కూడా నష్టపోతున్నారని ప్రభుత్వం పునర్ ఆలోచించి వీరికి న్యాయం చేయాలని ఎంపీపీ ఈరన్న కోరారు

## ముగిసిన గణపతి, ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలు - బండారు శ్రీనివాసులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని చెలిమి రోడ్ సీతారామాంజనేయ ఆలయంలోని సన్నిధిలో ఈ నెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు మూడు రోజులపాటు విద్యా గణపతి విముఖ విగ్రహ ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆలయ చెలిమి జీర్ణోదరణ సంఘము, మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని బండారు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా చివరి మూడవరోజుమ స్వామివారికి వివిధ అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకరణ అర్చకులు మోహన్ స్వామి చంద్రమౌళి స్వామి నిర్వహించారు. తదుపరి ప్రాణ ప్రతిష్ట తో పాటు శేష హెూమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణకు దాదాపు 1,000 మందికి పైగా భక్తాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు పెద్ద ఎత్తున భక్తాదులు, పట్టణ ప్రజలు విచ్చేసి, ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సుందరేశ్, లక్ష్మీనాథ్, రంగనాయకులు, వెంకట నరసింహులు, హేమంత్ కుమార్ తో పాటు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించండి

### -ఏపీవో సావిత్రి



రాప్తాడు మేజర్ న్యూస్ : ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ సిబ్బంది మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఏపీవో సావిత్రి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందికి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఏపీ ఓ సావిత్రి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున మొక్కల పెంపకానికి అనువుగా వాతావరణం ఉన్నదని వీలైనంత ఎక్కువ మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్ద చెత్త గుంత తవ్వుకోవడానికి ప్రభుత్వం 1200 రూపాయలు వెచ్చిస్తోందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు . అదేవిధంగా ఉపాధి హామీ సిబ్బంది సమావేశాలకు సక్రమంగా హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డీఈవో అత్యుత్తమ పనితీరుకు ప్రతిఫలమే ఉత్తమ పురస్కారం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనతి కాలం లోనే ప్రసాద్ బాబు అత్యుత్తమ పనితీరుకు ప్రతిఫలమే జిల్లా ఉత్తమ విద్యాశాఖ అధికారి అవార్డు అని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ రాయల్, సయ్యద్ సిరాజుద్దీన్ అన్నారు. బుధవారం ఏపీటీఎఫ్ నాయకులు డీఈఓ ప్రసాద్ బాబు కలిసి అభినందనలు తెలిపారు. ఆగస్టు 15వ తేదీన భారత స్వాతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల అండతో ఎమ్మెల్యే బావమరిది బహిరంగ అవినీతి

### - రిజిస్ట్రార్ రమణారావు వెంటనే సస్పెండ్ చేయాలి - సీపీఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు డిమాండ్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: అధికారుల అండతో అనంతపురం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యే బావమరిది బహిరంగ అవినీతి బయటపడడంతో అందుకు సంబంధించిన రిజిస్ట్రార్ రమణారావు వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు డిమాండ్ చేశారు. రిజిస్ట్రార్ రమణారావును వెంటనే విధుల నుండి తొలగించాలని బుధవారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో రాంనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు నగర సహాయ కార్యదర్శి రమణ అధ్యక్షత వహించగా నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు మాట్లాడుతూ... అనంతపురం సాయి నగర్ ఆరవ క్రాస్‌లో ఉన్న ఆస్త్ర హాస్పిటల్ భవనాన్ని బోనాల సుమీయ బోనాల షరీఫ్‌లు మార్చి 26, 2024 సం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, కొనుగోలు అనంతరం ఆ భవనం కరెంట్ బిల్లులు, మునిసిపల్ రికార్డులు, అలాగే మ్యాక్స్ సొసైటీ బ్యాంకులో రూ. 85 లక్షల రుణం కూడా వారి పేరుమీద మంజూరైనట్లు తెలిపారు. అనంతపురం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారులు కాసుల ఆశతో నిబంధనలకు విరుద్ధంగా, అదే ఆస్తిని మళ్లీ మే 3, 2025న కుంటిమద్ది శివ పేరుమీద డబుల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు వెల్లడించారు.ఇది బహిరంగ అవినీతి చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు.గత ప్రభుత్వ కాలంలో ఐఏఎస్, ఐపిఎస్ ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అవినీతికి పాల్పడి ఈ రోజు జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నారనీ, అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతపురం ఎమ్మెల్యే కుటుంబ సభ్యుడు బావమరిది అశోక్ చేతిలో రిజిస్ట్రేషన్ కార్యాలయం నడుస్తున్నది అన్న




అనుమానం ప్రజల్లో పెరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ డబుల్ రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ అవినీతిలో పాలుపంచుకున్న రిజిస్ట్రార్ రమణారావు మరియు సంబంధిత సిబ్బందిపై విధుల నుండి తొలగించాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అనంతపురం నగరంలో ఇటువంటి డబుల్ రిజిస్ట్రేషన్లు మళ్లీ జరగకుండా ఉన్నతాధికారులు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. అవినీతిని ప్రోత్సహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ , ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పద్మావతి, కార్యవర్గ సభ్యులు లింగామయ్య, నగర సహాయ కార్యదర్శులు వి కృష్ణుడు, నగర కార్యవర్గ సభ్యులు అల్లిపీర, ఏల్లుట్ల, నారాయణస్వామి, రాజు,చందుభాష, ఖాజా గౌశల్ వార్, జానకి, యశోదమ్మ, వరలక్ష్మి, ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్, మంజునాథ్, మున్న, సుందరరాజు, ఆచారి, ఖాజా పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు అందని ద్రాక్షగా మారిన స్టడీ లీవ్

### - ఆర్ఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రాజు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల స్టడీ లీవ్ అందని ద్రాక్షగా మారిందని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( ఆర్ఈఎఫ్) అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజ్ బుధవారం ఒక ప్రకటనలో వాపోయారు.భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, విద్యా ఉద్యోగాల్లో వెనుకబాటుకు గురైన తరగతులకు సమాన అవకాశాల కోసం కొన్ని అవకాశాలను ,వెసులుబాటును కల్పించిందన్నారు. వెనుకబడిన వర్గాల కోసం అందులోనూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల అభ్యున్నతి కోసం, ప్రమోషన్ లో అవకాశాల కోసం, ఉద్యోగం పొందడం వల్ల అర్థాంతరంగా ఆగిపోయిన చదువులను కొనసాగించడం కోసం, 1977లో కేంద్ర ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నత చదువులు చదువుకోవడానికి జీవో నెం 342 ద్వారా అవకాశం కల్పించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఏపీ రూల్స్ 1933, ఫండమెంటల్ రూల్స్ 84 ద్వారా రూల్ పొజిషన్ కల్పించిందన్నారు.అయితే అన్ని డిపార్ట్మెంట్లో ఈ అవకాశాన్ని ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సద్వినియోగం



చేసుకుంటున్నారు, కానీ సచివాలయ శాఖలో మాత్రం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ఈ అవకాశం కొరకురాని కోయ్య గా మారిందన్నారు. ఉద్యోగులు స్టడీ లీవ్ కి అప్లై చేసుకున్నప్పటికీ కొంతమంది ఉన్నతాధికారులు నిర్లక్ష్యం, ఉద్దేశపూర్వకంగానే నెలలు, సంవత్సరాలు తరబడి అవకాశం అందకుండా, ఉద్యోగుల భవిష్యత్తును ప్రత్యక్షంగా, పరోక్షంగా నీరు కారుస్తున్నారు. త్వరలో సమాచార హక్కు చట్టం ఉపయోగించి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఎంతమందికి స్టడీ లీవ్ లు కల్పించారు విషయాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా తెలుసుకుంటాం. త్వరలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాలు, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాలు ద్వారా భారీ ఎత్తున సచివాలయం శాఖ మంత్రినీ, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ , ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాం, న్యాయస్థానాలు ద్వారా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఆర్ఈఎఫ్ ముందుకు వెళ్తుందని తెలిపారు.

## వ్యాపార, పరిశ్రమ ఏర్పాటులో ఉద్యమ్ పత్రం కీలకం




కదిరి, మేజర్ న్యూస్: వ్యాపార, పరిశ్రమల స్థాపనలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పత్రం చాలా కీలకమైనదని పరిశ్రమల శాఖ అధి కారులు పేర్కొన్నారు. బుధవారం ఉద్యమ్ రిజిస్ట్రేషన్, పరిశ్రమల ఏర్పాటుపై ఖాద్రి మండల మహిళా సమాఖ్య కార్యాల యంలో అవగాహన సదస్సు జరిగింది. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమా వేశంలో ఆర్డీవో ఆఫీసు ఏఓ రవికుమార్, పరిశ్రమల శాఖ విస్త రణ అధికారులు సంజీవరాజు, దుర్గేష్, ఓబులేసు లు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాంప్ ప్రోగ్రామ్ లో భాగంగా చేపట్టామ న్నారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పత్రం ఔత్సాహిక, వ్యాపార, పారిశ్రామికవేత్తలకు చాలా ఉపయోగకరమైనదన్నారు. వ్యాపార, పరిశ్రమల స్థాపన లో ఉద్యమ్ ఆధారంగానే బ్యాంక్ లు రుణాలు, పరిశ్ర మల శాఖ నుండి వచ్చే సబ్సిడీలు లభ్యమౌతాయన్నారు. ఔత్సాహిక వ్యాపార, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం నుంచి వచ్చే అనేక ప్రయో జనాలు పొందవ చ్చన్నారు. సరైన అవ గాహన లేక దళారు లను నమ్మి వేల రూపాయలు నష్టపోతున్నారు. చాలా సులభతరమైన ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కోసం ఔత్సాహికుల ప్రయోజనం కోసం ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. కదిరిలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 150 మంది హాజరయ్యారు. 45 మందికి అక్కడికక్కడే ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేశామన్నారు. మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ కోర్సులకు స్పాట్ రిజిస్ట్రేషన్స్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం, బ్లెకింగ్ వర్శిటీ (స్వీడన్) సంయుక్తంగా కలిసి ఇంటిగ్రేటెడ్ కోర్సులను అమలు చేస్తున్న కోర్సులలో బుధవారం సి ఎస్ ఈ విభాగానికి ఒక అడ్మిషన్ జరిగినట్లు డైరెక్టర్ ఆచార్య పి. సుజాత తెలిపారు. ఇంకా ఈ అడ్మిషన్ల లో సి ఎస్ ఈ 2, ఈ సి ఈ 7 సీట్లు మిగిలి ఉన్నాయని, ఈ మిగిలిన సీట్లకు స్పాట్ రిజిస్ట్రేషన్స్ అవకాశం కల్పిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, డైరెక్టర్ పి. సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల జేఎన్టీయూఏ కొరకు డైరెక్టర్ ఫారన్ అఫైర్స్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కోర్సు ద్వారా విదేశాల్లో ఉద్యోగం సంపాదించడానికి ఇక్కడ విద్యార్థులకు గొప్ప సువర్ణ అవకాశమని ఉపకులపతి తెలిపారు.

# రేపు కదిరిలో జాబ్ మేళా..

## నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కదిరి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాదాపు 10 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ తెలియజేశారు. మెగా జాబ్ మేళా లో 10 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని,వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,తీసుకొని అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9390176421 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు.

# ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించిన పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లోని బీసీ కళాశాల వసతి గృహాన్ని బుధవారం పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు బాబా వలి బీసీ హాస్టల్ లో విద్యార్థుల తో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాబా వలి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ బిల్లులను విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న బాత్రూం టాయిలెట్స్ పనులను తొందరగా పూర్తి చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, హాస్టల్స్ లో దోమలు ఎక్కువగా వస్తున్నాయని, వాటి నివారణకు దోమ తెరలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు హాస్టల్ కమిటీ నాయకులు దిలీప్, రంగ ,వీర, అజయ్, రోహిత్, జనార్ధన్ ,అభిలాష్, శశి ,మంజునాథ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసి జిల్లా కేంద్రం తరలిపోకుండా ఒప్పిస్తాం..

## వాల్మీకి సాధికారిక కమిటీ జిల్లా అధ్యక్షులు...

పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి కేంద్రంగా మూడు సంవత్సరాల క్రితం ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం తరలిపోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఒప్పిస్తామని శ్రీ సత్యసాయి జిల్లా వాల్మీకి సాధికారిక కమిటీ జిల్లా అధ్యక్షులు బోయ రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం తరలింపు అనేది కొందరి అపోహ మాత్రమేనని, జిల్లా కేంద్రం తరలిస్తున్నట్లు ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు. శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి కేంద్రంగా శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటు అయిందని, జిల్లా కేంద్రం ఇక్కడే ఉంటుందనే నమ్మకం తెలుగుదేశం పార్టీ నాయకులకు బలంగా ఉందన్నారు. జిల్లా కేంద్రం తరలింపు అనే అంశంపై వైకాపా నాయకులకు బలమైన సమాచారం ఉంటే జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా తెలియజేయవచ్చునని సూచించారు. తెలుగుదేశం పార్టీ ఈ ప్రాంత ప్రజల మనోభావాలను ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, జిల్లా కేంద్రం పుట్టపర్తి లోని ఉంటుందని నమ్మకం, విశ్వాసం మాకు ఉందన్నారు. జిల్లా కేంద్రం పుట్టపర్తి లోనే ఉంటుందని మా ప్రజాప్రతినిధులకు ఎంతో నమ్మకం ఉందని, ఇందులో ఎలాంటి అనుమానాలు అపోహలు పెట్టుకోవద్దని ఆయన వైకాపా నాయకులకు సూచించారు.

# యువకుడు ఆత్మహత్య

లేపాక్షి మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిధిలోని తిలక్ నగర్ లో ఉన్న ఆకాష్ (28)అనే యువకుడు ఉరివేసు కుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతుని తల్లి భూదేవి పోలీసులకు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తనది కల్యాణదుర్గం స్వగ్రామమని, కర్ణాటకలోని గౌరిబిదనూరుకు చెందిన రవిచంద్ర కుమార్ వివాహం అయిందన్నారు. అయితే గత 15 సంవ త్సరాల క్రితం భర్తను వదిలేసి ఇద్దరు కుమారులతో లేపాక్షి మండల తిలకనగర్ లో ఇల్లు నిర్మించుకుని స్థిరపడినట్టు పేర్కొ న్నారు. కాగా మంగళవారం తాను గౌరిబిదనూరుకు వెళ్లాలని, బస్టాండుకు వదిలి రావాలని తెలపగా ద్విచక్ర వాహనంలో నన్ను బస్టాండుకు వదిలి వెళ్లాడని తెలిపారు. అయితే తన కుమారుడు మృతి చెందారని రాత్రి సమాచారం రావ డంతో అప్పటికప్పుడే ఇంటికి వెళ్లి చూడగా ఫ్యాన్కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని ఈ విషయం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎయస్ ఐ షర్ఫుద్దీన్ మృతుని తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని, పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# దోమల నియంత్రణకు చర్యలు తీసుకుందాం!

## ప్రపంచ దోమల దినోత్సవ సభలో ఇంచార్జ్ జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము లో జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవంపై కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దోమ కాటు ద్వారా పరాన జీవులు మానవులకు మలేరియా వ్యాధిని వ్యాపింప చేస్తాయి అని ప్రపంచానికి తెలియజేసిన సర్ రోనాల్డ్ రాస్ గురించి స్మరించుకున్నారు. రాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. అందుకు గుర్తుగా ఆగస్టు 20వ తేదీన ప్రతి సంవత్సరం ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకొను చున్నాము. ఈ ఆవిష్కరణకు గాను సర్ రోనాల్డ్ రాసుకు 1902 వ సంవత్సరంలో వైద్యశాస్త్రంలో మొట్టమొదటిసారిగా నోబెల్ బహుమతి పొందారు. ఆయన కృషి వలన మలేరియాకు చికిత్స కనుగొని మరణాలను గణనీయంగా తగ్గించ గలుగుతున్నామని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ నందు దోమల ఉధృతి పెరిగి మలేరియా డెంగీ చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అందరూ దోమల



పుట్టుక, పెరుగుదల వాటి వల్ల వచ్చే జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారు వ్యాధులకు గురి కాకుండా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్ రావు, ఇంచార్జ్ డెమో త్యాగరాజు, డాక్టర్ సురేంద్ర రెడ్డి, హెచ్ ఈ ఈ ఓ నాగరాజు, డిప్యూటీ హెచ్ఈవో గంగాధర్, మలేరియా కార్యాలయం విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య, అబ్దుల్ మునాఫ్, రమేష్,సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి, రమేష్, రాఘవేంద్రారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తనకల్లు వాసి గల్ఫ్ దేశంలో మృతి

**– 20 రోజుల తర్వాత స్వదేశానికి మృతదేహం – ఎమ్మెల్యే కందికుంటకు కృతజ్ఞతలు తెలిపిన మృతుడి కుటుంబ సభ్యులు**

కదిరి, మేజర్ న్యూస్ : తనకల్లు మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్ వీధికి చెందిన నూర్ మహమ్మద్ (30) వ్యక్తి గల్ఫ్ దేశం, ఖత్తర్ లో గత నెల 31న దురదృ ష్టవశాత్తు మృతి చెందారు. 20 రోజుల తర్వాత బుధవారం మృత దేహాన్ని స్వదేశానికి రప్పించేలా చేసిన మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సీఎంఓ కార్యాలయ అధికా రులకు కోరడంతో.. మృతదేహం బుధవారం తనకల్లుకు చేరుకుంది. పేద కుటుంబానికి చెందిన మృతుడు నూరు మహమ్మద్ కుటుంబ పోషణకు విదేశాలకు వెళ్లి మృత్యువాత పడటం ఆ కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చిం దన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమా ర్తెలు అనాథలు కావ డంతో వారిని ప్రభు త్వమే ఆదుకోవాలని బంధువులు, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నూరు మహమ్మద్ మృత దేహం స్వదేశానికి పంపకుండా



అక్కడి సెట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని , తమ కుమారుడి నూరు మహమ్మద్ మృతదేహం రప్పించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు కుటుంబ సభ్యులు విన్నవించు కొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎంవో కార్యాలయ అధికా రులకు తెలియజేసి మృత దేహాన్ని తనకల్లు వచ్చేలా కృషి చేశారు. నూర్ మహమ్మద్ మృతితో ఆ కుటుంబం అనాథ గా మారిందని, కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని తనకల్లు వాసులు డిమాండ్ చేశారు. మృతదేహాన్ని తనకల్లు కు వచ్చేలా కృషిచేసిన మంత్రి సత్య కుమార్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# పేకాట స్ధావరంపై మెరుపు దాడులు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం తరిమెల గ్రామ సమీపంలోని దేవరకొండ పరిసర ప్రాంతంలో పేకాట శిబిరంపై శింగనమల పోలీలులు మెరుపు దాడులు చేసి 5మంది పేకాట రాయళ్లను అరెస్టు చేసినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఏస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల ఎస్సై విజయ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పేకాట స్థావరం పై దాడులు నిర్వహించి 5మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేయడంతో పాటు వారివద్ద నుంచి 35వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.

# నూతన వదువరులు ను ఆశీర్వదించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయం నందు టీటీడీ కల్యాణ మండపంలో అరవకూరు గ్రామ టీడీపి నాయకులు సి.చెన్నయ్య కూతురు పవిత్ర .రాజు లు వివాహం నికి అనంతపురం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి జి శ్రీధర్ చౌదరి బుధవారం హాజరై నూతన వదువరులు ను ఆశీర్వదించారు. వీరి తో పాటు టీడీపీ మండల కన్వీనర్ మురళి ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య. టీడీపీ మండల నాయకులు జయప్రకాష్ గౌడ్.బాట వెంకటేష్ పుట్టా.నరేష్. ముట్టల అక్కులప్ప. అరవకూరు టీడీపి అధ్యక్షులు అంకె శ్రీరాములు మాజీ సర్పంచ్ వెంకటరాముడు.నాయకులు బండి అంజి బంది సంగప్ప.ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్. బొగ్గు అశోక్.బట్టి వీరితోపాటు పలువురు పాల్గొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు సరికాదు

నార్పల,మేజర్ న్యూస్ :నందమూరి వంశీయుడు జూనియర్ ఎన్టీఆర్ పైన వారి కుటుంబ సభ్యులపైన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎన్టీఆర్ ఫ్యాన్స్ సాయి,హర్ష, ఈషా, ఇస్మాయిల్, ప్రతాప్, రఫీ,రాఘవ, ప్రకాశ్, హరి,విష్ణు, వెంకటరమణ , హరి రమేష్ తెలియజేశారు. దేశానికే స్ఫూర్తిగా నిలిచిన జూనియర్ ఎన్టీఆర్ లాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలను చేయటం చాలా బాధాకరమని వారు తెలియజేశారు.ఇలాంటి సంస్కృతి తెలుగు రాష్ట్రాలలో పెరిగిపోతున్నదని రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకొని ఇలాంటి సంస్కృతిని అంతం చేయాలని సూచించారు.

63

# దళితుల ఇళ్ల పట్టాల విషయంలో న్యాయం చేయండి

## – తహశీల్దార్‌కు దళిత సంఘాల వినతి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జంతులూరులో సర్వేనెంబర్ 276 లో దళితులకు కేటాయించిన భూ మిని భార్య పేరుతో ఆన్లైన్లో ఎక్కించుకున్న విఆర్ఓ కుమారస్వామి పై చర్యలు తీసుకోవాలని జంతులూరు గ్రామస్తులు దళిత సంఘాల నాయకులు సీఐ పుల్లయ్యకు బుధవారం ఫిర్యాదు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తహసిల్దారు శ్రీధరమూర్తికి వినతిపత్రం అందించారు. పట్టాల పంపిణీ వేగం చేయాలని కోరారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దృష్టికి తీసుకెళ్లామని, తహసిల్దార్ స్పందించి పేదల పట్టాల విషయంలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో దళిత సంఘాల నాయకులు చిన్న ఆంజనేయులు, రామంజి, జంతులూరు గ్రామస్తులు మారెన్న, వెంకటేష్ పాల్గొన్నారు.





## అర్హులైన అంగ వికలాంగులకు పెన్షన్ రద్దయిందని బాధితులు ఆవేదన

హిందూపురం మేజర్ న్యూస్: - కొందరు పుట్టుక తోనే వికలాంగత్వం, మరికొందరు ప్రమాదవశాత్తు, పక్షపాతం తో కాలం వెలుబుచ్చు తూ జీవనం సాగిస్తున్న బాధితుల కోసం కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం అలాంటి వారికి పెన్షన్లు మంజూరు చేస్తూ వారికి అండగా నిలిచింది. ఆ పెన్షన్లు నగదు తోనే జీవనం సాగిస్తూ ఎంతో సంతృప్తికరంగా ఉండేవారు.అయితే కూటమి ప్రభుత్వం లో అర్హులైన కొంతమంది వికలాంగుల కు పెన్షన్లు రద్దు చేయడం తో వారి బాధ యమునా తీరుగా మారిన సంఘటన హిందూపురం ప్రాంతంలో చోటుచేసుకుంది. నియోజకవర్గంలో వికలాంగుల పెన్షన్ రీ వెరిఫికేషన్ లో భాగంగా అర్హులైన వికలాంగుల ను కూడా పెన్షన్ రద్దు చేసినట్లు నోటీసులు జారీ చేశారు.ఇందులో భాగంగా హిందూపూర్ రూరల్ మొత్తం7606 పెన్షన్లు ఉండగా అందులో 767 వికలాంగ పెన్షన్లు ఉన్నాయి. వీటిలో 142 వికలాంగ పెన్షన్లు రద్దు చేశారు.అర్హులైన వికలాంగులకు కూడా పెన్షన్లు రద్దు చేశారని బాధితులు హిందూపురం మండల పరిషత్ కార్యాలయం వరకు వచ్చి అధికారులతో తమ గోడను విలపించారు. మలుగూరు గ్రామానికి చెందిన గంగమ్మ పక్షపాతంతో బాధ పడుతుండేది ఆమె పూర్తిగా మంచానికి పరిమితమైంది ఆమెకు గత కొన్ని సంవత్సరాలుగా రూ.15 వేలు పెన్షన్ వచ్చేది. ఆమెకు కూడా పెన్షన్ రద్దు చేయడంతో ఆమె ఆందోళన వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులు ఆమెను ఆటో వాహనం లో తీసుకొని వచ్చి ఎంపీడీవో కార్యాలయంలో కింద పడుకోబెట్టి ఎంపీడీవో సరస్వతి ముందు చూపించారు. ఇలా అర్హులైన పెన్షన్లు రద్దు చేయడం మరి కొందరి వి పెన్షన్లు తగ్గించడం తో ఆందోళనకు గురయ్యారు. అర్హులైన తమకు ఏ రకంగా పెన్షన్ రద్దు చేస్తారని ఆ వేదన వ్యక్తం చేస్తూ తిరిగి పెన్షన్లు పునరుద్ధించాలని వినతి పత్రాలు సమర్పించారు.

## పాత బావిలో పడి మహిళ మృతి

అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 20: మండల కేంద్రంలోని స్థానిక వాగేష్ వారి పాత బావిలో పులి కుంట గ్రామానికి చెందిన మహిళ నాగమ్మ (49) బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకోంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈమె పుట్టుకతోనే అంగవైకల్యం గా ఉండి మానసిక స్థితి సరిగా లేనందున అమరాపురం పట్టణంలో అడుక్కొని తింటూ ఉండేదని అదేవిధంగా ఈనెల 11 వా తేదీ నుండి కనిపించడం లేదని బుధవారం అమరాపురం సమీపంలో ఉన్న వాగేసప్ప పాత బావిలో పడి చనిపోయి తేలి ఆడుతూ ఉండినదని మృతురాలి చెల్లెలి కొడుకు పీకే రవిచంద్ర ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

## వినాయకుడి విగ్రహాల పర్మిషన్‌కు ఫీజు కట్టనవసరం లేదు..!

**- విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి...సీఐ కౌలుట్లయ్య**

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శింగనమల సీఐ కౌలుట్లయ్య,ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు నిలుపడానికి తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు.విగ్రహాలు నిలపడానికి



వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం కలిగించు విధముగా ఉండే స్థలాలను ఎంచుకోరాదని సూచించారు. వినాయక విగ్రహాలకు నిర్వాహకులే తగిన భద్రత కల్పించుకోవాలని 24%ఇ%7 ముగ్గురు కమిటీ సభ్యులు తక్కువ కాకుండా విగ్రహ రక్షణ కొరకు ఉండాలన్నారు.బలవంతపు వసూళ్లకు పాల్పడకూడదని, అట్టివారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.మైక్ ఉపయోగించే వారు మైక్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలన్నారు. పర్మిషన్ లో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించవలెనని,విగ్రహాల వద్ద బాక్స్ టైప్ సౌండ్ బాక్సులను మాత్రమే వాడవలేనని తెలిపారు.డీజే సౌండ్ ఉపయోగించరాదని సూచించారు.మసీదు, చర్చిల సమీపంలో విగ్రహాలు ఏర్పాటు చేయువారు ప్రార్ధనలు జరుగు సందర్భంలలో సౌండ్ తగ్గించాలన్నారు.విగ్రహాల వద్ద పూజా మరియు ఇతర కార్యక్రమాలను రాత్రి 10 గంటల కల్లా పూర్తి చేసి ముగించవలెను.విగ్రహ ప్రతిష్టకు విద్యుత్ శాఖ ఇంజనీర్లచే అనుమతి పత్రము తీసుకుని తాత్కాలిక విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేసుకొనేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వినాయక విగ్రహాల వద్ద దీపములు వెలిగించి వదిలేయడము వలన అగ్ని ప్రమాదము సంభవించు అవకాశము కలదు. కనుక మంటపములో దీపములు వెలిగించి అవి పూర్తిగా ఆరి పోయే వరకు నిర్వాహకులు దగ్గర వుండవలెను.వినాయక ఉత్సవ మండపములు వద్ద ఇసుక బకెట్లు, నీళ్ల డ్రమ్ములు సిద్ధముగా ఉంచవలెనని తెలిపారు.దీని వలన ఏదైనా అగ్ని ప్రమాదము జరిగినచో వెంటనే ఆర్పివేయవచ్చును అన్నారు. ఎప్పటికప్పుడు పోలీసువారు ఇచ్చు ఆదేశాలను తప్పక పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల జోలికి వెళ్లి భవిష్యత్తు ఛిద్రం చేసుకోవద్దు

**- ఎస్వీ కళాశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని జీసస్ నగర్ లోని ఎస్ వి డిగ్రీ, పీజీ కళాశాలలో మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమం, సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ బి. అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం పై ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతిభావంతులు మర వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మెడికల్, పోలీస్ మరియు ఈగల్ శాఖల ద్వారా జిల్లాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణ తో ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు.యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము మాదకద్రవ్యాలు నియంత్రించడానికి గత సంవత్సర కాలం నుండి గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఈ డ్రగ్స్ బారిన పడిన వారిని కాన్సెలింగ్ ఇవ్వడానికి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు ప్రభుత్వ డి-అడిక్షన్ సెంటర్ మరియు ప్రైవేట్ సంస్థ వారిచే నడుపుతున్న దివ్య శ్రీ, డి-అడిక్షన్ సెంటర్, అనంతపురం కు పంపి వారికి తగిన వైద్యం అందించేలా పాటుపడాలని విద్యార్థులను కోరారు. ఈ డా. బృంద యన్. యం. బి. ఏ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ముఖ్యముగా ఈ యొక్క డ్రగ్స్ అనేది యువత పైనే




ఎక్కువ ప్రభావితం చేస్తు బంగారు భవిష్యత్తు వీటి వల్ల తమ లక్ష్యాలను నిర్దేశించుకోలేక పోతున్నారని వారూ చెప్పారు.

ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, నిల్వ ఉంచిన, రవాణా చేసిన నేరంగా పరిగణించబడుతుందని దీనికి పది సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఇతర వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. అనిల్ కళాశాల విద్యార్థుల తో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం పైన అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో శ్రీ బి. అనిల్, సూపరింటెండెంట్, విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అనంతపురం, జూనియర్ సహాయకులు చాంద్ బాషా, షఫీఉల్లా, జూనియర్ సహాయకులు, శ్రీ హనుమంతు, ఎస్. ఐ. ఈగల్ శాఖ, యన్. వి. ప్రసాద్, ప్రిన్సిపాల్ , ఆనంద బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పాత విధానంలోనే డీఎస్సీ మెరిట్ లిస్ట్ జాబితా ప్రకటించాలి..

**- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ ఫ డీఎస్సీ మెరిట్ లిస్ట్ జాబితా పాత విధానంలోనే కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ డీఎస్సీ టీచర్ల నియామకాల విషయంలో ఈసారి కొత్త విధానం రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వాటి వల్ల ఎవరికి లబ్ది చేకూరుతుందని ప్రశ్నించారు. డీఎస్సీ మెరిట్ లిస్ట్ జాబితా పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కొత్త విధానంలో అర్హత పొందిన అభ్యర్థులకు వారి సెల్ఫోన్లకు మెసేజ్లు రావడం జరుగుతుంది వచ్చినవారు వెరిఫికేషన్ కి జిల్లాలో వెళ్ళండి అని తెలిపారు. ఇలా దొంగ చాటున అభ్యర్థుల జాబితా దాచిపెట్టి లంచాల కోసం ఈ నిర్ణయం తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే ఇలాంటి నిర్ణయాన్ని రద్దుచేసి డీఎస్సీ మెరిట్ లిస్ట్ జాబితా పాత




విధానంలోనే పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని కుల్లాయి స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు నందకిషోర్ అఫాన్ బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మించాలని మోకాళ్లపై నిలబడి నిరసన

**- మూడవరోజు కొనసాగిన సిపిఎం రిలే నిరాహార దీక్ష**

**- మద్దతు తెలిపిన పలువురు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు, కాలనీ ప్రజలు బుధవారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని , నడిమి వంక సైడ్ వాల్ నిర్మించాలని, గుంతల రోడ్లు మరమ్మత్తు చేయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మూడవరోజు నీలిమ సర్కిల్ నుంచి రిషిత పబ్లిక్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్ రెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం చేపట్టిన న్యాయమైన డిమాండ్ ను అనంత నగరపాలక వర్గం జిల్లా యంత్రాంగం స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం ప్రజల రాకపోకలు జరుగుతున్న ఈ రోడ్డులో చాలా అధ్వానంగా ఉందని వర్షం వస్తే మరి అధ్వాన్న పరిస్థితులు ఈ రోడ్డులో తలెత్తుతాయని తెలిపారు. తాను కూడా తనవంతుగా ఈ సమస్యను పాలకవర్గం తో మాట్లాడి మా ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సమస్య రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం చూసి పరిష్కారం



చేయాలని కోరారు. సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారుతున్న నగరంలో రోడ్ల పరిస్థితి మారకపోవడం బాధాకరం అన్నారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వాలు స్పందించకపోవడం విచారకరం అన్నారు. ఈ సమస్య పరిష్కారం చేసేంతవరకు సిపిఎం పోరాటం చేస్తుందని అందులో భాగంగా నేడు రహదారి దిగ్బంధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దీక్షలకు సంఘీభావంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య, లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, 47, 48 డివిజన్ల కార్పొరేటర్లు రామచంద్ర, శ్రీనివాసులు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు రామమునిరెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు ప్రకాష్, ఇర్ఫాన్, వలీ, జీవ, రాజు, గఫూర్ ,లతీఫ్ లక్ష్మీనారాయణ, ఎర్రి స్వామి, వెంకట,హాజీ వలీ, రాముడు, ప్రజానాట్యమండలి శ్రీనివాసులు ,పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.



## నూతన మూల్యాంకన విధానాన్ని ఉపసంహరించుకోవాలి..

### ఏపీటీఎఫ్ డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్: జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయుల నుండి వస్తున్న ప్రాతినిధ్యం దృష్ట్యా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు డిఈఓ దగ్గర మాట్లాడుతూ పాఠశాలల పరీక్షల నిర్వహణలో మూల్యాంకన పుస్తకాలను సరఫరా చేసి అమలు చేస్తున్న కొత్త విధానం వల్ల అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి, ఈ పని అంతయు పనివేళలో జరగాల్సిన బోధన సమయాన్ని హరించి వేసే విధంగా ఉంటూ విద్యార్థులకు తీరని నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందన్నారు. అన్ని పుస్తకాలను ఉపాధ్యాయులు ఇంటికి తీసుకెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. కావున అసెస్మెంట్ బుక్లెట్ విధానాన్ని ఉపసంహరించుకొని సాధారణ మూల్యాంకన విధానాలనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ని కోరారు. అదేవిధంగా అనేకమంది ఉపాధ్యాయులకు జూన్, జులై మాసాల జీతాలు అందలేదు. కావున వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోగలరని ఈ రెండు సమస్యలను సత్వరమే పరిష్కరించగలరని ప్రాతినిధ్యం చేశారు. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, నాయకులు ఈజీ నాగభూషణం, రంగనాయకులు, పుల్లయ్య, హిమగిరి ప్రసాద్, తిప్పేస్వామి, పర్వతయ్య, రామాంజనేయులు, మహేష్, కలిముల్లా, రామ్మూర్తి, సుహేల్, మన్సూర్, బి ఎన్ శ్రీనివాసులు, హనీఫ్, నస్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి సుపరిపాలన కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని వెస్ట్ నరసాపురం పంచాయితీలోని నాగులగుడ్డం గ్రామంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరించినట్లు బిజెపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. 2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాక దేశంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుక వచ్చారని తెలిపారు. మోడీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు.నేరుగా ప్రజలకే పథకాలు అందేలా చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచే వచ్చే ప్రతి పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు,మదిరేపల్లి నరేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్లో వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు స్థానికులతో రాత్రిపూట సమావేశం.

## రాత్రిపూట ఏదైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తేవాలి

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని అంబేద్కర్ నగర్ లో వన్టౌన్



సిఐ వెంకటేశ్వర్లు విసిట్ చేశారు స్థానికంగా ఉన్న వారితో సమావేశం ఇక్కడ ఏ సమస్యలు వచ్చినా పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకురా వాలని తెలియజేశారు రాత్రిపూట దొంగల బెడద లేకుండా ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండాలని బ్లూ కోర్ట్ సిబ్బంది కూడా వస్తారని, ఏదైనా సమస్య వస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని వన్ టౌన్. సీఐ తెలియజేశారు.